

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 16 అక్టోబర్ 2024 13 పేజీలు


### ప్రమాదకరంగా...రహదారులపై
# ధాన్యం కుప్పలు...!

- ఇబ్బందిగా మారిన రోడ్డు మార్గాలు...!
- కనిపించని కల్లాలు. రోడ్లపైనే వడ్ల ఆరబోత
- రోడ్లపై ప్రయాణం చేయాలంటే భయపడుతున్న వాహనదారులు
- ధాన్యం కుప్పల ఢీకొని తరచూ ప్రమాదాలు..
- రైతులకు సూచనలు ఇవ్వాలని వేడుకుంటున్న వాహనదారులు





**సూర్య గంభీరావుపేట**

రైతులు తమ వరి ధాన్యాన్ని రోడ్లపై విస్తారంగా ఆరబోయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బం దులకు గురై ప్రమాదాల బారిన పడుత ున్నారు. చేతికొచ్చిన ధాన్యం ఆరబోసేందుకు కల్లాలు లేకపోవడంతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు. మండల పరిధిలోని పలు రహదారులలో (మిగతా 2లో)

### కోరుట్లలో యువకుని
# దారుణ హత్య

**సూర్య కోరుట్ల టౌన్**






జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఓ యువకుని దారుణ హత్య సోమ వారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ప్రకాశం రోడ్డు కు చెందిన బోయిని సాగర్ (33) అలియాస్ మంచోడు అనే యువకుడి పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన ఘటన సంచలనం రేపింది. తీవ్రగాయాలైన సాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్ లు చేరుకొని హత్యకు గల కారణాలపై విచారిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ప్రమాదాల నివారణకు కాటమయ్య
# రక్షక కవచం కిట్ వినియోగం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**




తాటి చెట్ల పై నుంచి కల్లు తీసే గౌడ కార్మికుల ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగపడు తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ ఎంపీడీవో ప్రాంగణంలోని నూతన గ్రంధాలయ భవనంలో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈత చెట్లు, తాడి చెట్లు జీవనాధారంగా కొనసా గుతున్న గౌడ సోదరులకు అవసం మైన సహాయం అందిం చేందుకు కాటమయ్య కిట్లను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. కుల వృత్తులు చేస్తున్న సమ యంలో జారి పడిపోయి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు రక్షణ కవచంగా నిలిచే కాట మయ్య రక్షణ కవచం కిట్లను అందిస్తున్నామని అన్నారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అంది స్తున్నామని, ప్రమాదాలు జరిగితే (మిగతా 2లో)




# వామ్మో దొంగలు..



**సూర్య, ఎల్లారెడ్డిపేట / వీర్నపల్లి**



- బతుకమ్మ పండుగే టార్గెట్
- ఏటా పండుగ ముందే చోరీ
- వరుసగా మూడో ఏటా దొంగతనం
- మద్దిమల్లలో వరుస ఘటనలు
- దొంగలు దొరికేనా

2లో..

### వ్యక్తిగత పరిశుభ్రతతో
# ఆరోగ్యం మెరుగుపడుతుంది

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, హుజూరాబాద్ రూరల్**

విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగడానికి పరిశుభ్రంగా ఉండాలని, చేతుల శు భ్రత వల్ల చాలా వ్యాధులను (మిగతా 2లో)



# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కవచం కిట్ వినియోగం


(మొదటి పేజీ తరువాయి)

పరిహారం సైతం అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ఆర్థికంగా రాష్ట్ర చాలా దెబ్బతిందని, ప్రతి నెలా వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్ల అప్పుల వడ్డీలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం అంశంలో వెనుకాడటం లేదని అన్నారు. ఆర్థిక లీకేజీలను, ఆడంబరాలను అరికడుతూ ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామని అన్నారు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ ప్రవేశ పెట్టామని, 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ఏర్పాటు చేస్తున్నామని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. రేషన్ కార్డ్ స్థానంలో త్వరలోనే ఫ్యామిలీ కార్డు అందజేయడం జరుగుతుందని, ఆ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అందుతాయని అన్నారు. ప్రతి రోజు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పని చేస్తుందని, ఇటీవల జరిగిన అసెంబ్లీలో కూడా ఉదయం ప్రారంభించి మరునాడు ఉదయం 3 గంటల వరకు ప్రజా సమస్యల మీద చర్చించడం



జరిగిందని, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పై ఎవరైనా సూచన అందిస్తే దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వేములవాడ దేవాలయం అభివృద్ధికి నిధులు తెచ్చుకున్నామని, అదేవిధంగా దశాబ్దాల కల వేములవాడలో నూలు యార్డ్ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నమని అన్నారు. సామూహికంగా పెద్ద ఎత్తున ఈత చెట్లు పెంచే అవకాశాలను పరిశీలించి ఆ దిశగా చర్యలు చేపడతామని ప్రభుత్వ విప్ తెలిపారు. కాలువలకు ఇరు వైపులా ఈత చెట్లు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 200 మంది గౌడ కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ కిట్లను పంపిణీ చేస్తుందని, ఈ రోజు వేములవాడ, సిరిసిల్ల నియోజక వర్గాలలో ఎంపిక చేసిన 400 మంది లబ్ధిదాంలకు రక్షక కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. చెట్లపై నుంచి జారి పడటం ద్వారా వచ్చే వైకల్యంతో అనేక ఇబ్బందులు గీత కార్మికులు పడేవారని, ఈ రక్షక కిట్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, దీని వినియోగం పై కార్మికులకు శిక్షణ సైతం అందించామని, దీనిని కార్మికులు తప్పనిసరిగా వినియోగించు కోవాలని, ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని అన్నారు. కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ, ప్రతి గీత కార్మికుడికి రక్షక కిట్ అందించే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, అబ్కారీ శాఖ అధికారి పంచాక్షరీ, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వామ్మో దొంగలు..



**సూర్య, ఎల్లారెడ్డిపేట / వీర్నపల్లి**

బతుకమ్మ పండుగొస్తే తల్లిగారింటికెల్లె కోడల్లు, అత్తారింటికెల్లే ఆడపడుచులు, బంధువులింటికెల్లే కాలనీవాసులు తాళం వేసి వెలితే తిరిగి వచ్చేసరికి ఆ వీధిలో చోరీ జరుగుతుందని వీర్నపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న ఓ పల్లె భయాందోళనకు గురవుతున్నది. వివరాల్లోకెళితే గత మూడేళ్లుగా రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామంలో ఒగ్రెను ఆనుకొని ఉన్న ఓ వీధిలో బతుకమ్మ పండుగ ముందే జరుగుతున్న చోరీ ఘటనలు గ్రామంలో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. రెండేళ్ల క్రితం దయ్యాల మల్లయ్య ఇంటిలో దొంగతనం జరగగా అర తులం బంగారం, 32 తులాల వెం డి ఆభరణాలు, రూ. 45 వేలు నగదు ఎత్తుకె ళ్లారు. గత ఏడాది దయ్యాల లింగయ్య ఇంటిలో దొంగ తనం జరగగా 5తులాల వెండి, అర తులం బంగారం, చెవి కమ్మలు, రూ. 30 వేల నగదు దోచుకెళ్లారు. ఇటీవల బతుకమ్మ ముందే మాజోజు సత్తయ్య కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట లోని తన కొడుకు సంతోష్ ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి చోరీ జరిగింది. ఇందులో 2 గ్రాముల లాకెట్,17 తులాల వెండి ఆభరణాలు, రూ. 20వేల నగదు ఎత్తుకెళ్లారు. ఈ ముగ్గురు కూడా ఇదివరకే ఠాణాలో ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం పురోగతి లేకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు దొంగలు దొరికేనా ఆరు బయట ప్రశాంతంగా నిద్రపోయిన పల్లెలో ఏటా జరుగుతున్న దొంగతనాలతో తమ గ్రామంలో తమ చరాస్తులకు భద్రత ఎంత అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుపడుతుంది

(మొదటి పేజీ తరువాయి)

అరికట్టవచ్చుని, అందుకే అందరూ వ్యక్తిగత శుభ్రత పాటించి, ఆరోగ్యంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం హుజురాబాద్ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు తనకు ప్రభుత్వం అందజేసిన యూనిఫాం, షూస్ ధరించి, సమయానికి పాఠశాలకు హాజరుకావాలని కోరారు. పిఎం శ్రీ క్రింద ఎంపికైన ఈ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, దానికి తోడు మంచి నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, మనోధైర్యాన్ని ఇస్తూ, కార్పోరేట్ స్కూల్ పిల్లలకు దీటుగా ఎదగడానికి అవకాశం ఉందని అన్నారు. విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చుని, అందుకే మంచి విద్య, క్రమశిక్షణ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధులు కాశీనాథ్, ఫణీంద్ర, ఎమ్మార్వో కనకయ్య, ఎంపిడిఒ సునీత, హెచ్ఎం అనురాధ, యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, ఎంపీవో సతీష్, ఎస్.బి.ఎం రమేష్, వేణు, ఏపిఎం తిరుపతి, నాగరాజు, కళ్యాణి, రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకయాప్

**- డిగ్రీ కళాశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా - కరీంనగర్ పలు కళాశాలలో పర్యటించిన డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకోసం వారు ఉద్యోగాలు సాధించేలా ఒక ప్రత్యేక యాప్ ను రూపొంది స్తున్నామని, ఈ దీపావళి పండుగ రోజు ఆ యాప్ ను ప్రారంభించి నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తీసుకు వస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలలను సందర్శించారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదలకు ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్ బకాయిలను విడుదల చేయిస్తానని అన్నారు.ప్రైవేట్ విద్యా సంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సైతం హెల్త్ కార్డులు వచ్చేలా కృషి చేస్తానని... కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను పరి ష్కరిస్తానని, ఓల్డ్ పెన్షన్ స్కీం తీసుకు వచ్చేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్ద తు తెలిపి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.రాష్ట్ర




ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.

## ప్రమాదకరంగా...రహదారులపై ధాన్యం కుప్పలు...!

(మొదటి పేజీ తరువాయి)

అడుగడుగున ధాన్యం ఆరబోస్తుండడంతో నిత్యం ఏదో ఒకచోట వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో ధాన్యం కుప్పల తోటి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. రోడ్డుపై ధాన్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తాము పండించిన పంటలను కాపాడుకోవడం కోసం రోడ్లపై కుప్పలు కుప్పలుగా దాన్యం పోయడమే కాకు ండా వాటి చుట్టూ పెద్ద పెద్ద బండ రాళ్ళను చుట్టు పెట్టడంతో రాత్రివేళలో ఆ దాన్యంపై నల్లటి పరదాలు కప్పడంతో రాత్రి వేళల్లో వాటిని గమనించకుండా వాహనదారులు నేరుగా వెళ్లి వాటిని ఢీ కొట్టి ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు.రైతులు పంటను రక్షించే క్రమంలో ఇతర వ్యక్తుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని, రోడ్లపై వరి ధాన్యం కుప్పలు పోయడం సరికాదని ఒకవేళ రోడ్డుపై పోసుకునే విధివిధానాలను సూచిస్తూ పోలీసులు అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## ప్రభుత్వ కళాశాల భూమి ని కబ్జా నుండి కాపాడండి

**- తహశీల్దార్ కు వినతి**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 125 సర్వే నెంబర్ భూమిని కొందరు భూ కబ్జాదారులు కబ్జా చేశారని, వారి నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య కు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో జూనియర్ కాలేజ్ భూమిని కొంతమంది కబ్జా చేయడంతో ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి సంఘాలు కలిసి ధర్నాలు, రాస్తారోకోలు వారం రోజుల పాటు పోరాటాలు చేశారని అన్నారు. అప్పటి ప్రభుత్వం సర్వేయర్లతో సర్వే చేయించిందని, కానీ ఎలాంటి నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదని అన్నారు. ఈ సందర్భంగా అప్పుడు ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి సైదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని, నిర్ణయం మాత్రం తీసుకోలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం కబ్జాకు గురైన సుమారు 80 ఎకరాలను భూ కబ్జా దారుల నుంచి రక్షించాలని, రెవిన్యూ రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయించి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, కొలిపాక సమ్మయ్య, తునికి సమ్మయ్య, పసుల స్వామి, ములుగు రమేష్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పుల్లాచారి కి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న పోతిరెడ్డి పేట మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు రావుల పుల్లా చారిని మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని తిరిగి ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తొగరు సదానందం, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి. ఇమ్రాన్, హర్షద్పాల్గొన్నారు.

**- రవీందర్ రావు కుటుంబానికి పరామర్శ....**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డిష్ ఆపరేటర్ రవీందర్ రావు కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్కి ఘన సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



సమాజంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల రక్షణ, దేశభద్రత పోలీసుల లక్ష్యమని, పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తున్నారని వారి సేవలు ప్రశంసనీయమని కార్ఖానగడ్డ అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ మాజీ అధ్యక్షులు రమన్ అన్నారు. మంగళవారం కార్ఖానగడ్డకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పిట్టల నర్సింగం పోలీసు డిపార్ట్మెంట్లో 29 సంవత్సరాలు సర్వీస్ను పూర్తి చేసుకొని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 29 సంవత్సరాలుగా పోలీస్ డిపార్ట్మెంట్లో విశిష్ట సేవలు అందించి ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న నర్సింగం మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవ చేయాలని ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఆకాంక్షించారూ. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధారాణి, కృష్ణ సిరికొండ శ్రీనివాస్,ఎడ్ల నాని, పిట్టల సృజన్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# మీసైల్ మ్యాన్ డా.ఏ.పీ.జే అబ్దుల్ కలాం విగ్రహం ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలో అంబేద్కర్ నగర్ చౌరస్తా వద్ద సామాజిక కార్యకర్త మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో మిస్సైల్ మన్ భారతరత్న, మాజీ రాష్ట్రపతి డా.ఏ.పీ.జే అబ్దుల్ కలాం విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సూడ చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, టీపీసిసి అధికార ప్రతినిధి రోహిత్ రావు సంయుక్తంగా కలిసి విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశం గర్వించదగ్గ నాయకులని మహా మేధావి వారు చేసిన అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి వారిని ఆదర్శంగా తీసుకొని అందరూ వారి అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. టిపీసీసీ అధికర ప్రతినిధి రోహిత్ రావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సం.లలో ఇప్పటి వరకు కరీంనగర్ నగరంలో మైనార్టీ నాయకుని విగ్రహం నగరంలో లేదని ఇదే మొదటి ఒక మైనార్టీ నాయకుని విగ్రహం అని




ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహం పెట్టడం చాలా హర్ష నియమని మరియు ఏపీజే అబ్దుల్ కలాం గారు ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడని అపర చాణక్యుడని వారి కీర్తిని కొనియాడారు. సామాజిక కార్యకర్త విగ్రహ వ్యవస్థాపకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ నేను రాహుల్ గాంధీ పాదయాత్ర భారత్ జోడోయాత్ర చేస్తున్న సమయంలో రామేశ్వరం వెళ్లి వారి ఇల్లు, మ్యూజియం, వారి సమాధిని సందర్శించడం జరిగింది అక్కడ వారి గురించి తెలుసుకోవడానికి దేశం, ప్రపంచం నలు మూలల నుంచి వస్తున్న ప్రజలను చూసి నేను ఆశ్చర్య పోవడం జరిగింది. ఒక ముసలాయన కట్టే పట్టుకొని వచ్చి చాలా ఒక భావోద్వేగంతో వారి సమాధిని దర్శించినప్పుడు ఆ ముసలాయన రెండు చేతులు జోడించి వారి కళ్ళలో నీరు వచ్చింది, పక్కనే ఉన్న నేను అది చూసి ఇంత ప్రేమాభిమానాలు పొందిన గొప్ప నాయకుడు ఏపీజే అబ్దుల్ కలాం అని వారి విగ్రహం ఎలాగైనా కరీంనగర్‌లో పెట్టాలని అక్కడే నిశ్చయం చేసుకొని రావడం జరిగింది. దాదాపు 2 సంవత్సరాల తర్వాత ఈరోజు భారతరత్న అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా ఈ రోజు విగ్రహం పెట్టడం చాలా సంతోషమని మహమ్మద్ అమీర్ పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కార్పొరేటర్లు కుర్ర తిరుపతి,ఆర్ష మల్లేశం ,షర్ఫుద్దీన్, మెండి చంద్రశేఖర్,అలీబా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, సమద్ నవాబ్, సయ్యద్ కామారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ప్యాక్స్‌ను సందర్శించిన పలు రాష్ట్రాల డీసీసీబీ బృందాలు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్‌ను పశ్చిమ బెంగాల్,ఉత్తర్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ డి సి సి బి బ్యాంకు బృందాలు సందర్శించాయి.ముఖ్య అతిథులుగా రజనీ పాండే, ప్రశాంత్ దుబే, బర్డ్ లక్నో, డి జి ఎం క్షేత్ర సందర్శన కోసం చొప్పదండి సంఘానికి పై రాష్ట్రాల డిసిసిబి బ్యాంకు సిబ్బందిని తీసుకు వచ్చారు. వీరికి పాక్స్ డెవలప్మెంట్ సెల్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ సంఘం అభివృద్ధి గురించి, సంఘం పొందిన అవార్డులు ఎన్సీడీసీ & నాఫ్స్కాబ్, రైతులకు ఇస్తున్న రుణాలు,ఎరువులు, పురుగు మందులు గోదాముల గురించి వివరించారు. సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి స్వాగతం పలికి సంఘం ద్వారా రైతులకు చేస్తున్న పలు సేవలు గురించి వివరించారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు ఆర్థికంగా సహాయం చేసి రైతులకు సకాలంలో పంట రుణాలు, దీర్ఘకాలిక



రుణాలు రైతులకు అందే విధంగా తోడ్పడుతుందని తెలిపారు.ఇఫ్కో కంపెనీ రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తున్నారని తద్వారా రైతులకు సకాలంలో ఎరువుల కొరత లేకుండా గోదాముల్లో నిలువ చేస్తున్నామని తెలిపారు.ఇఫ్కో కంపెనీ సంఘానికి ఉచితంగా డ్రోన్ అందించిందని తద్వారా రైతులు వారి పంట పొలాలకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నారని కూలీల కొరతను అధిగమిస్తున్నారని తెలిపారు. పంట రుణం పొందిన ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద అదనంగా ఒక ఎకరాకు 20వేల రూపాయల చొప్పున రుణ సదుపాయం అందిస్తున్నామని సొసైటీ సభ్యుడు చనిపోతే 15000 దహన సంస్కారాల నిమిత్తం అందజేస్తున్నామని, సొసైటీ సిబ్బందికి, రైతులకు ఇన్సూరెన్స్ సొసైటీ తరపున చేయించామని తెలిపారు. సంఘ సెక్రటరీ కళ్లెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సొసైటీ పాలకవర్గం సహకారంతో, సొసైటీ సిబ్బంది అంకితభావంతో పని చేయడం ద్వారానే సంఘానికి దేశవ్యాప్త గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు.సంఘంలో జరుగుతున్న లావా దేవీల గురించి వివరించారు. సంఘం మరింత బలోపేతం కావడానికి గల కారణాలను వివరించారు.కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎంజయ ప్రకాష్, కెడీసీసీబీ డీజీమ్ బ్రహ్మానంద రావు, సంఘం డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య, నాంపల్లి మల్లయ్య, మంగాలారపు మల్లారెడ్డి, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**- సిపిఐ పార్టీ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో ఉదయం పూట తడిసిన ధాన్యాన్ని రైతులతోపాటు పరిశీలించిన బోయిని తిరుపతి అనంతరం మాట్లాడుతూ గత పది రోజులు నుంచి వరి ధాన్యం కోతలు మొదలయినాయి ఐకెపి సెంటర్లు లేక రోడ్లపైనే ధాన్యం కుప్పలుగా పోసినారు అని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కుప్పలు తడుస్తున్నాయి వాటిని రోడ్లపైనే ఆరబోస్తున్నారు. అవి కొంచెం ఆరే సమయానికి మళ్లీ వర్షాలు పడుతున్నాయి దీనివలన వడ్లు పూర్తిగా నల్లగా మారుతున్నాయి.దీన్ని అదునుగా భావించి దళారులు ప్రభుత్వ రేటు కన్నా చాలా తక్కువకు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో దళారులకు తక్కువ రేటుకు అప్పజెప్పి పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు లబోదిబోమంటున్నారు తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉన్నాయి. కావున ప్రభుత్వం తక్షణమే ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కూడా కొర్రీలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ పక్షాన బోయిని తిరుపతి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు ఉప్పారపు సంపతి, వెంగళ తిరుపతి,బండపల్లి మల్లేశం, రెడ్డి కొమరయ్య,దొబ్బల రాజమల్లు,ఉప్పారపు తిరుపతి, మవురపు రమేష్,రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- బీజేపి నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి సుగుణాకర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీలో పలువురు అధ్యాపక అధ్యాపకేతర బృందాన్ని బీజేపి నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి సుగుణాకర్ రావు కలిసినారు. ఈ సందర్భంగా ఆయన రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందిగా వారికి విజ్ఞప్తి చేశారు.

## చెరువులో చేప పిల్లలు విడుదల

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని గనుకుల కొండాపూర్‌లో శ్రీ మైలారం కుంట చెరువులో మంగళవారం రోజున ముదిరాజ్ సంఘం కులం పెద్ద మనషులు 50,000 రూపాయల విలువగల చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్ద మనిషి గూడేల్లి మల్లేశం, సభ్యులు చొక్కల్ల కొండయ్య, బల్ల బలరాజ్, చోక్కల్ల నర్సయ్య, చోక్కల్ల బుచ్చయ్య, పాల్గొన్నారు.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వస్తువుల వితరణ

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ రేకుర్తిలో పెద్ది ప్రమీల జ్ఞాపకార్థం వారి యొక్క కుటుంబ సభ్యులు మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బదిరుల పాఠ శాలలో, బ్లైండ్ స్కూల్లో వారి యొక్క అవసరాల నిమిత్తం టేబుల్ ఫ్యాన్, ఫ్యాన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇల్లు పథకం అమలుకై కమిటీలు ఏర్పాటు చేయాలి

**సూర్య, వీణవంక**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించాలని ఎండి సాహెబ్ హుస్సేన్ సూచించారు. ఊళ్లలో సర్పంచ్ లేదా పంచాయతీ ప్రత్యేకాధికారి చైర్మన్, మున్సిపాలిటీలో చైర్మన్‌గా కౌన్సిలర్ లేదా కార్పొరేటర్, సభ్యులుగా మహిళా సంఘం నుండి ఇద్దరు, బీసీ, ఎస్సీ, ఎస్టీల నుంచి ఒక్కొక్కరుగా నియమించుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, వార్డు స్థాయిలో, మున్సిపాలిటీలో కూడా సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరవేసే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాధ్యతగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నటు వంటి అర్హత కలిగిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే విధంగా ఈ కమిటీలు పనిచేయాలని సాహెబ్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల కొండల్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, పర్లపల్లి ప్రసాద్, పత్తి సమ్మిరెడ్డి, ఆలేటి శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE II- ADDL. JUNIOR CIVIL JUDGE AT: KARIMANGAR.**

**O.S.NO. 1394 OF 2022**

BETWEEN:-

**Pendota Vijayalaxmi.** .....Plaintiff

AND

**Pendota @Chelloju Laxmi.** ....Defendants

To

**PENDOTA @ CHELLOJU LAXMI, W/o. Sreehari, Age:34years, Occ:House-Wife,R/o. C/o. Chelloju Rajamouli, Mulkanoor village, Chigurumamidi Mandal Of Karimnagar Dist. Cell: 7093358067.**

The above named Plaintiff has filed the above suit for Declaration of Title and Perpetual Injunction in respect of suit schedule property against defendant and the same is **Posted on 04-11-2024 at 10:30A.M.,** for appearance of the above named Defendant either in person or through your counsel before the Hon'ble Court and to answer the claim.Therefore, you the above named Defendant here by informed to appear before the said Hon'ble court on **04-11-2024 at 10:30A.M.** In default of your appearance the matter will be heard and determined in your absence.

"BY ORDER OF THE COURT"

Date:16-10-24

**Sd/-**

**DAMERA NAGARAJU,**

**Advocate for the Plaintiff.**

**H.No.5-4-295,KAPUWADA,**

**KARIMNAGAR - 505001**

**Cell: 94401 45945**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## సెయింట్ జార్జ్-CBSEలో వార్షిక క్రీడా సంబరాలు

**సూర్య కొత్తపల్లి**



మంగళవారం రోజున కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE)లో వార్షిక క్రీడా సంబరాలు ప్రారంభించారు.మొదటగా విద్యార్థులు ఆటల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ అద్భుతమైన నృత్య ప్రదర్శన మరియు ప్రసంగాలతో అలరించారు.తదుపరి చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపల్స్ భార్గవ్ గారు మరియు నిరంజన్ గారు, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి టార్చ్‌తో రన్ చేసి ఆటలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు శారీరక దృఢత్వం కూడా ఎంత ముఖ్యమని మరియు పాఠశాలలో చదివేపుడే వాళ్లకి ఈ అవకాశం వస్తుందని, ఈ వార్షిక క్రీడా సంబరాలు మూడు రోజులు అనగా అక్టోబర్ 15,16 & 17 లలో జరుగుతాయని మొదటి రోజు అథ్లెటిక్స్ రెండవ రోజు క్రికెట్, ఖో–ఖో మరియు బాస్కెట్బాల్, మూడవరోజు వాలీబాల్ హ్యాండ్ బాల్ మరియు టేబుల్ టెన్నిస్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఆటలు కేవలం సెయింట్ జార్జ్ విద్యార్థులకు మాత్రమే మరియు ఈ ఆటలు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని వాక్యానించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ జగన్, రజిత, సత్బీర్, వెంకటేష్, కవిత, సాయినాథ్, సత్యేందర్ మరియు అమన్ ప్రీత్‌లు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని కళాశాల ఫిజిక్స్ విభాగంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ అబ్దుల్ కలాం జీవిత శైలి, వారు సాధించిన విజయాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు తెలియ జేశారు. ఫిజిక్స్ విభాగం అధిపతి పి నితిన్ విద్యార్థులను ఉద్దేశించి అబ్దుల్ కలాం సూచించిన మార్గంపై నడుస్తూ విజయాలను సాధించాలని తెలిపారు. ఫిజిక్స్ విభాగం ఉపన్యాసక బృందం డాక్టర్ కె రాజేష్, డాక్టర్ ఏ రాజేశ్వరి, డాక్టర్ బి అశోక్, బి రాజు, డాక్టర్ రమేష్ బాబు, జువాలజీ విభాగం అధిపతి జ్యోతిలక్ష్మి, కిరణ్మయి, గణిత విభాగం అధిపతి రాజేష్, కంప్యూటర్ విభాగం అధిపతి ఆంజనేయులు, ఇతర ఉపన్యాసక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను సన్మానించిన హిందూ సంఘాల ప్రతినిధులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్, పలు హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను సన్మానించారు. జిల్లాలో వినాయక చవితి నిమర్జనం, బతుకమ్మ, దసరా సంబరాలను, దుర్గా నవరాత్రులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా పండగలను జరుగుటకు సహకరించినందుకు విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో మర్యాద పూర్వకముగా కలిసి



శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణం లో జరుగుటకు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ తరపున కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## తండ్రిని చంపిన కొడుకుకి జీవిత ఖైదు

**- 5000 రూపాయల జరిమాన**

**సూర్య జగిత్యాల**

తండ్రిని చంపిన కొడుకుకి జీవిత ఖైదు, రూ.5000 జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా న్యాయమూర్తి నీలిమ మంగళవారం తీర్పు వెల్లడించారు. గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపల్లి గ్రామానికి చెందిన గడుగు పోచయ్యకు అతని చిన్న కొడుకైన ప్రభుదాస్‌కి మధ్య భూమి విక్రయానికి సంబంధించి గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ నేపథ్యంలో నిందితుడు ప్రభుదాస్ తన తల్లిని రాళ్లతో కొట్టి గాయపరిచి, తండ్రిని కర్రతో తలపై కొట్టి చంపాడు. మృతుని మరదలు సుగుణ ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధించారు. ఈ కేస్‌లో పీపీగా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌గా రవీందర్ రెడ్డి, మహేష్ బాబు, సిఎంఎస్ ఎస్ఐ రాజు నాయక్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్,కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్‌లు నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## నేడు మండలి ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**

రాబోవు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ మరియు టీచర్స్ శాసన మండలి(ఎమ్మెల్సీ)నియోజకవర్గ ఎన్నికల కోసం ఓటర్‌గా నమోదు చేసుకొనుటకు అవకాశం వచ్చే నవంబర్ 6కి చివరి తేదీ అవుతుంది.కావున దీని గురించి అవగాహన కార్యక్రమం 16-10-24 బుధవారం రోజున ఉదయం 11 గంటలకి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో మీటింగ్ హాల్,కోరుట్ల నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,వివిధ ప్రభుత్వ డిపార్మెంట్స్ హెడ్స్ హాజరు కాగలరని కోరనైనది.

## రక్షణ లేని విద్యుత్ నియంత్రికలు

**- తరచూ మూగ జీవాలు బలి**

**- చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు**

**సూర్య ఎండపల్లి**



మండల వ్యాప్తంగా విద్యుత్ నియంత్రికలకు రక్షణ కవచాలు లేక మూగ జీవాలు బలవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న విద్యుత్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఇటీవల మండలంలోని రాజారాంపల్లి పాత గూడూరు బ్రిడ్జి వద్ద రోడ్డు కు ఆనుకుని ఉన్న విద్యుత్ నియంత్రిక వద్ద మూగ జీవాలు మేత కు వెళ్లి విద్యుత్ వైర్లను తాకడంతో గమనించిన స్థానికులు విద్యుత్ ను ఆఫ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈ సంధర్భంగా స్థానికులు మాట్లాడుతూ విద్యుత్ నియంత్రికలకి రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలని ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు ఉద్యోగులకి విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని ఇదే రహదారి వెంబడి అంగడి రోజున రైతులు, గ్రామస్థులు వాహనాలు పెద్ద ఎత్తున్న వెళుతుంటారని ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ఆరోపించారు. గ్రామ పంచాయతీ, వార సంత గుత్తేదారులు కూడా వార సంత జరిగే ప్రాంతంలో కనీస వసతులు ,వాహన పార్కింగ్ ఏర్పాటులో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ సమస్య పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

**సూర్య మేడిపల్లి**

అక్టోబర్21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కోరుట్ల సర్కిల్ పరిధిలోని కోరుట్ల,కథలాపూర్,మేడిపల్లి మండలాల క్రీడాకారులతో సీ ఐ సురేష్ బాబు సౌజన్యంతో కోరుట్ల వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడుతుంది అని వాలీబాల్ టోర్నమెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌లు ఎం ఏ బారి,వెంకట్ రెడ్డి,గంగాధర్,లక్ష్మి నారాయణ,అమెర్‌లు తెలిపారు.టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 10000/-వేల రూపాయలు, రెండవ బహుమతిగా 8000/-వేలు, 3వ బహుమతిగా 5000/-వేల రూపాయలుగా ప్రకటించారు.పరిసర గ్రామాల క్రీడాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బీర్పూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ

**సూర్య బీర్పూర్**




బీర్పూర్ పోలీస్ స్టేషన్‌ను జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేసినారు. పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతా లను, పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బందికి దరఖాస్తుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. 100 డయల్‌కు త్వరగా స్పందించాలని, రాత్రి వేళల్లో నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. వారి వెంట జగి త్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, బీర్పూర్ ఎస్సై కుమారస్వామి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాచుపల్లిలో పశు వైద్య శిబిరం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల కొడిమ్యాల మండలం లోని నాచుపల్లి గ్రామంలో మంగళ వారం మండల పశు వైద్య అధికారి కమలాకర్ ఆధ్వర్యం లో పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 130, గేదెలకు,80,ఎద్దులు,ఆవులకు, ఉచిత గాలి కుంట టీకాలు వేయడం జరిగింది అని మండల పశు వైద్య అధికారి కమలాకర్ తెలిపారు. అక్టోబర్ 15, నుండి నవంబర్ 15వరకు, పశువులకు అన్ని గ్రామాలలో ఉచిత గాలి కుంట టీకాలు వేయడం జరుగుతుంది అని ఈ సదవకాశాన్ని పాడి రైతులు సదువునియోగించుకొని పశువులకు గాలి కుంట వ్యాధి సోకకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మండల పశు వైద్య అధికారి కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పశు వైద్య అధికారి కమలాకర్, సిబ్బంది ఎండి ఇషాక్, స్వామి, గౌసుద్దీన్,రవి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌ను సన్మానించిన విహెచ్పి నాయకులు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ను విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల నాయకులు మంగళవారం చైర్ పర్సన్ ఇంట్లో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వినాయక చవితి నిమర్జనం, బతుకమ్మ, దసరా సంబరాలను, దుర్గా నవరాత్రులలో మున్సిపల్ పక్షాన ప్రత్యేకంగా ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా పండగలను జరుగుటకు సహకరించినందుకు సన్మానించినట్టు వారు తెలిపారు.

## రసాయన శాస్త్ర పరిశోధక పుస్తకావిష్కరణ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం రసాయన శాస్త్ర సహాయక ఆచార్యులు డాక్టర్ నీలి వాసవి రచించిన నిజామాబాద్ భూగర్భజలాలు, నేలపై ఘన వ్యర్థాలు, లీకేట్ ప్రభావం, స్థిరమైన నిర్వహణకు మార్గాలు అనే పరిశోధక పుస్తకాన్ని అధ్యాపక బృందం సమక్షంలో కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ కె. రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ పరిశోధనలో ఘన వ్యర్థాలను పర్యావరణంలోకి విడుదల చేయడానికి బదులుగా వాటిని శుద్ధి చేయడం, రీసైక్లింగ్ చేయడం అత్యవసరమని, లేనిచో భావితరాలకి ముప్పు వాటిల్లుతుందని, వాటి నిర్వహణ కోసం ప్రజల ప్రభుత్వ భాగస్వామ్యంతో సమర్థవంతమైన వ్యూహాలని అనుసరించాలనే ముఖ్యమైన విషయాలను పరిశోధకురాలు వివరించారు.ఈ సందర్భంగా వాసవిని ఉప ప్రధానాచార్యులు చంద్రయ్య, పరీక్ష నియంత్రణ అధికారి ప్రమోద్ కుమార్, అదనపు పరీక్ష నియంత్రణ అధికారి వి. వరప్రసాద్, రాంచంద్రం, టి ఎస్ కె సి కో ఆర్డినేటర్ జి. నీరజ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి జి. సుజాత, యం.ఎ. రహీమ్,శ్రీలత,జమున, సునీత, జ్యోత్స్న అధ్యాపకులు అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కుస్తాపూర్, రత్నాపూర్, రాఘవపేట్ గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలను డిబ్ల్యువో బి.నరేష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసారు. సంబంధిత రిజిస్టర్‌లు పరిశీలించి క్రమం తప్పకుండా మెను ప్రకారం పోషకాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు సమయాపాలన పాటించాలని లేని యెడల చర్యలు తప్పవని అన్నారు. రత్నాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను ఆకర్షించేలా వాల్ పెయింట్ వెయించిన ఉపాధ్యాయురాలుని అభినందించారు.

## మాల సంఘం అధ్యక్షుడిగా పులి ఎల్లయ్య ఏకగ్రీవం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ మాల సంఘం ఎన్నికలు మంగళవారం నిర్వహించారు.అధ్యక్షుడిగా పులి ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా ఎట్టెం చంద్రయ్య, పులి లక్ష్మణ్,కె రాజు, అల్లునూరి సత్యం, బోగే ప్రేంసాగర్, గౌరు తిరుపతి,బోగే చిన్నయ్య, కె.పోచయ్య,దమ్మ నల్లగొండ, గంధం చంద్రయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పులి ఎల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో మాల సంఘం అధ్యక్షుడి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మాల కుల సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంఘ నియమ నిబంధనలను అనుసరిస్తూ సంఘ బలోపేతనికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగే రాజయ్య, బోగే పాపయ్య, కుస వినోద్, ఎట్టం నర్సయ్య, బోగే రాజశేఖర్,బోగే లక్ష్మణ్,పులి పోచయ్య, పులి రమేష్, గంధం శంకర్, దమ్మ మల్లయ్య,అల్లునూరి మల్లేష్, పులి పుట్టలయ్య, గుమ్మడి ముత్తయ్య, ఎట్టెం తిరుపతి,గౌరు సతీష్, గౌరు మధు,నాయిని లింగయ్య,గౌరు రాజనర్సయ్య, పులి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల ప్రతిష్టాపనలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో జరిగిన సీతారాముల ప్రతిష్టాపన ఉత్సవంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయనకు ఆలయ అర్చకులు ఆలయంలోకి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# ఆర్జీ-3 వాహన టెండర్లలో గోల్‌మాల్ ?

## - అధికారుల చేతివాటంతో నిర్వాసితులకు తీవ్ర అన్యాయం

## - సీఅండ్ ఎండీకి, విజిలెన్స్‌కు బాధితుల ఫిర్యాదు



**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ పరిధిలో సింగరేణి వాహన టెండర్లలో గోల్‌మాల్ జరుగుతోందని భూనిర్వాసితులైన బాధితులు పొన్నం బాలక్రిష్ణ, మేడగోని నరెందర్‌లు మంగళవారం సెంటినరీకాలనీలో విలేకరులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా భూనిర్వాసితులకు ఉపాధి కల్పనలో భాగంగా అద్దె వాహనాలు ఏర్పాటు చేసుకొనుటకు అవకాశం కల్పించిందని దీనిని పారదర్శకంగా అమలు చేసి నిర్వాసితులకు టెండర్ నిర్వహణ ద్వారా వాహనాలు పెట్టుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత స్థానిక డివిజన్ అధికారులపై ఉందన్నారు. కానీ ఆర్జీ-3 డివిజన్ పరిధిలో అధికారులు భూనిర్వాసితుల వాహనాల టెండర్లలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని, దీంతో అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా చిత్రీకరించి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేస్తూ తద్వారా ఒక్కో వాహన టెండర్ అనర్హులకు కేటాయించే క్రమంలో సుమారు రూ. లక్ష వరకు వసూలు చేస్తూ అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా ఎంక్వయిరీ నం. ఆర్.311700398 ద్వారా తేది: 16-02-2018 తేదీన తీసిన లక్కీ డ్రాలో తమ బంధువులు రెండు అద్దె వాహనాలకు ఎంపికయ్యారని, అట్టి డ్రా విజేతల టోకెన్ నం. 601, 626 లుగా తెలిపారు. కాగా టెండర్ నిబంధనల ప్రకారం ఒక నిర్వాసిత కుటుంబంలో లక్కీ డ్రా ద్వారా ఎన్ని వాహనాలు పెట్టుటకు ఎంపికయిన ఒకరికి మాత్రమే అవకాశం కల్పిస్తామని, గతంలో మా కుటుంబ సభ్యులకు సంబంధించి ఇప్పటికే అద్దె వాహనాలు నడుస్తున్నందున మాకు అద్దె వాహనం పెట్టుటకు అనుమతించలేదు. కానీ ఎంక్వయిరీ నం. ఆర్.312000055 ద్వారా తేది: 12-052020 లో టోకెన్ నం. 229 ద్వారా విజేతగా నిలిచి వాహనం ఇప్పటి వరకు కొనసాగుతుండగా అదే కుటుంబానికి చెందిన మరో వ్యక్తికి ఎంక్వయిరీ నం. ఆర్.312400058 ద్వారా తేది: 27-05-2024 రోజున తీసిన డ్రా ద్వారా టోకెన్ నం. 128కు వాహనం నడుపుకునుటకు అవకాశం కల్పిస్తూ ఎల్.వో జారీ చేశారు. అట్టి వాహనాన్ని ఓసీపీ-1 సీహెచ్‌పీకి కేటాయించగా నెలన్నర రోజుల నుండి నడుస్తున్నది. ఇదే విషయంగా మేము గతంలో అనేక సార్లు ఆర్జీ-3 జీఎంని, పర్చేజ్ అధికారిని కలిసి తమ తండ్రి ల్యాండ్ లూజర్‌గా ఉన్నప్పటికీ వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్న అన్నదమ్ములమైన మేము వేర్వేరు కుటుంబ సభ్యులమని మాకు పెళ్లిల్లయి వేరుగా బ్రతుకుతున్నాం కాబట్టి మాకు వాహనం పెట్టుకునే అవకాశం కల్పించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నిబంధనలు అనుమతించవు అని తిరస్కరించారని తెలిపారు. ప్రస్తుతం ఆర్జీ-3 అధికారులు చేతివాటంతో పై ఎంక్వయిరీ నంబర్ ద్వారా ఒకే కుటంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు వారి తండ్రి ల్యాండ్ లూజర్‌గా ఉన్న భూమిపై అవకాశం కల్పించారు. అందుకు పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయి అని ఆరోపించారు. గతంలో కూడా ఇదేవిధంగా వాహనాలు కేటాయించడానికి ప్రయత్నించగా విషయం బయటకు పొక్కడంతో ఎల్‌వోలు రద్దు చేశారు. భూనిర్వాసిత అద్దె వాహనాల టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతున్నది. విషయం బయటకు వస్తే వాటిని రద్దు చేయడం లేదంటే యదావిధిగా అక్రమంగా టెండర్లు కొనసాగించడం జరుగుతున్నదని ఆరోపిస్తూ భూ-నిర్వాసిత అద్దె టెండర్లలో జరుగుతున్న అవినీతి, అధికారుల చేతివాటంపై సమగ్ర విచారణ జరిపి వారి పై కఠిన చర్యలు చేపట్టి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని సింగరేణి సీఅండ్ఎండీతో పాటు డైరెక్టర్ పా (చీఫ్ విజిలెన్స్ అధికారి)కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# జాతీయస్థాయి రెస్క్యూ పోటీలకు సిద్ధంకండి

## - నేటి నుంచి 53వ జోనల్ పోటీలు - జీఎంలు చింతల, ఎల్.వి, కాంపల్లి

**సూర్య, సెంటినరీ కాలనీ**

జాతీయ స్థాయిలో జరిగే రెస్క్యూ పోటీలకు సింగరేణి టీం సిద్ధంగా ఉండాలని కొత్తగూడెం కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ-2 జీఎం ఎల్.వి. సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కాంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. 8వ కాలనీలోని సింగరేణి రెస్క్యూ స్టేషన్‌లో బుధవారం,గురువారం జరిగే 53వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీల వివరాలను మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగా 6 టీమ్‌లు పాల్గొంటాయని తెలిపారు. ఆర్జీ-1 ఒక టీమ్, ఆర్జీ-2,3, ఎఎల్పీ కలిపి ఒక టీమ్, శ్రీరాంపూర్ ఒక టీమ్, బెల్లంపల్లి,మందమర్రి కలిపి ఒక టీమ్, భూపాలపల్లి టీమ్, కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు కలిపి ఒక టీం గా పోటీలలో పాల్గొంటాయని తెలిపారు. ఈ పోటిలకు ముఖ్య అతిధులుగా సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నునవత్ బలరాం, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పా) జీ. వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ



డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్ , డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్, ఏం.సావర్కర్, డిఏంఎస్, డిడిఎంఎస్ అధికారులు, కార్పొరేట్ స్థాయి జనరల్ మేనేజర్లు, యూనియన్‌ల ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ పోటీలకు డీఎంఎస్ అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారని వారు తెలిపారు. ప్రథమ చికిత్స, డ్రిల్, కవాతు, రెస్క్యూ రిలే ఈవెంట్, స్టాట్యుటరీ, థియరీలలో పోటీలు నిర్వహించడం జరుగుతాయన్నారు. టీమ్ సభ్యులకు ఈ పోటీలు జీడికే-7ఎల్.ఇ.పి భూగర్భగనిలో,మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు జరుగుతాయని తెలిపారు. ఈ టీమ్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిలో 16 మందిని ఎంపిక చేస్తారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ధన్‌బాద్‌లోని బీ.సీ.సీ.ఐ కంపెనీ ఆధ్వర్యంలో జరిగే జాతీయ స్థాయి రెస్క్యూ పోటిలలో సింగరేణి టీమ్ పాల్గొంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో పోటీల ఏర్పాట్లను పరిశీలించి, ఆహ్వానితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సమావేశంలో వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, డీజీఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజీఎం ఐఈడీ మురళీకృష్ణ, డీజీఎం ధనుంజయ,డీజీఎం ఏంవిటిసి విజయ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఐటీ మేనేజర్ నారాయణ, డీవైపీఎం వేణుగోపాల్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, రెస్క్యూ ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అధికారులకు సన్మానం

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈగా పని చేస్తున్న ఎన్. అశోక్ కమాన్పూర్ మండలానికి బదిలీ అయ్యారు. సబ్ ఇంజనీర్ సునీల్ సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి కి,లైన్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ ఎలిగేడు మండలానికి, లైన్ మెనులు రాజేశం బొంపెల్లికి, అంజయ్య కాల్వ శ్రీరాంపూర్ బదిలీ అయ్యారు.ఈసందర్భంగా మండలంలో విద్యుత్ అంతరాయం లేకుండా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అధికారులను మంగళవారం స్థానిక విద్యుత్ సిబ్బంది సన్మానించారు.కాగా గోదావరిఖని ఏఈగా పనిచేస్తున్న హరీష్ జూలపల్లి మండలానికి రానున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని నూతనంగా నిర్మించిన దూకణ సముదాయాలలో పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.వో రవీందర్ రాథోడ్, ఏ డి ఆర్ డి ఓలు తిరుపతి డి పి ఎం లు రవి, రజిని మాజీ జడ్పీటీసీ రామ్మూర్తి, ఏ పీఎం లు సంపత్, దివ్య, కళ్యాణి సి సి లు, జెడ్ ఎస్ అధ్యక్షులు సరస్వతి ఎమ్మెస్ అధ్యక్షులు శ్రీ వాణి, మహిళా స్వశక్తి సంఘాల మహిళలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణంలో చోరీ

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



8వ కాలనీలోని అల్లూరులో గల శ్రీ రాజరాజేశ్వర మద్యం దుకాణంలో ఆదివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు మద్యం దుకాణం యజమాని కూర శ్రీనివాస్ తెలిపిన ప్రకారం ఆదివారం రాత్రి షాప్ మూసేసమయానికి చిల్లర డబ్బులు 40 వేల. దొంగలు రాత్రి రేకులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి రూ 60 వేల విలువ చేసే మద్యాన్ని కౌంటర్లో ఉన్న రూ 40వేలను ఎత్తుకెళ్లినట్లు ఆయన తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న టూ టౌన్ పోలీసులు మద్యం దుకాణంలో జరిగిన దొంగతనం తీరును పరిశీలించి క్లూస్ టీ మ్ ని పిలిపించి పర్యవేక్షిస్తున్నారు. యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

# విక్టరీ వెంకటేష్ వీరాభిమాని కన్ను మూత

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సినీ నటుడు విక్టరీ వెంకటేష్ వీరాభిమాని ఇక్కడ అభిమాన సంఘం ద్వారా అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించిన ఫ్యాన్స్ రాష్ట్ర నాయకుడు తెలంగాణ దగ్గుబాటి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద రాజేష్ ఆనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు రాజేష్ మృతి పట్ల స్థానిక సినీ నటుల అభిమాన సంఘాల బాధ్యులు సంతాపం తెలిపారు.

# ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయం

## - ఎండపల్లి తహసిల్దార్ల రవికాంత్

**సూర్య, సెంటినరీ కాలనీ**




ప్రజలకు సేవ చేసే ప్రజాహిత కార్యక్రమాలు చేయడం హర్షణీయమని ఎండపల్లి తహసీల్దార్ కడార్ల రవికాంత్ అన్నారు. మంగళవారం ఎండపల్లి మండలంలోని గుల్లకోటలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి భారీ ఎత్తున స్పందన లభించింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికాంత్ మాట్లాడుతూ పుట్టిన గ్రామాన్ని మరువకుండా సానా రామకృష్ణారెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. తాను పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో స్థిరపడ్డ తన గ్రామానికి సేవ చేయాలనే దృక్పథం తో ఇక్కడ ప్రజాహిత కార్యక్రమమైన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే గుండ్లకోటలో సాన వారి కుటుంబ సభ్యులు ఇప్పటికే గ్రామ కమాన్ ను అలాగే వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఆలయం వద్ద హాల్ నిర్మించడం జరిగింది. అలాగే బస్టాండ్ ను కట్టించడం జరిగిందని అన్నారు. అలాగే గ్రామంలో మరిన్ని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని కోరుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ నల్లవెల్లి శంకర్ సభ్యులు లయన్ జబ్బర్ ఖాన్ లయన్ చంద్రమౌళి స్థానికులు సానా జయకర్, మారుతి, మాజీ సైనికులు ముదిగంటి వెంకట రమణారెడ్డి, జావా మహిపాల్ రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, సింహాచలం జగన్, సాన ప్రభాకర్, పాదం తిరుపతి బీసగొని సత్యం, భూసారపు రమేష్, పొన్నం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి భగీరథ నీటిని అందించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి బ్యూరో**

వచ్చే డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని కామారెడ్డి మున్సిపల్, 215 ఆవాసాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 195 కోట్లతో మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద పైప్ లైన్ పనుల్లో రాయి ఏర్పడి పనులు ఆగి పోయాయని, బ్లాస్టింగ్ చేయవలసి ఉన్నదని, ఆర్డీఓ అనుమతి కావాలని ఇంజనీరింగ్ అధికారులు కోరగా వెంటనే అనుమతించాలని ఆర్డీఓకు కలెక్టర్ సూచించారు. మరికొంత కల్వర్టుల పనులు





అటవీ భూముల్లో చేయవలసి ఉన్నందున జిల్లా అటవీ అధికారి అనుమతులు కావాలని తెలుపగా, అట్టి అనుమతులు ఇవ్వాలని డి.ఎఫ్.ఒ.ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 44 వెంబడి పైప్‌లైన్ వేయుటకు ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతులు కావాలని కోరగా, వెంటనే అనుమతించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనుల్లో భాగంగా 41 కి.మీ. పైప్‌లైన్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లన్న గుట్ట వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. నీటి శుద్ధి విధానం, నాణ్యత లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. నిజామాబాద్ కే.రాజేంద్ర కుమార్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, ఈఈలు నరేష్, రమేష్, డిప్యూటీ ఈ ఈ లు నవీన, కే.ఎల్.ఎస్.ఆర్. గుత్తే దారు అర్షిద్ అలీఫ్, ఇతర ఇంజనీర్లు, పాల్గొన్నారు.

# గల్ఫ్ మోసాలను అరికట్టేదెప్పుడు!

**సూర్య మోర్తాడ్**

ఏళ్ళు గడిచిన గల్ఫ్ మోసాలు మాత్రం ఆగడం లేదు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ట్రావెల్స్ యజమానులు,గల్ఫ్ ఏజెంట్లు బాధితుల ఆర్థిక పరిస్థితులను ఆసరగా చేసుకొని, వారికీ మాయమాటలు చెప్పి బుట్టలోవేసుకొంటున్నారు. గల్ఫ్ మోసాల పై పత్రికల్లో వార్తలు వచ్చిన స్పందించే వారు కరువయ్యారు. కుటుంబ పోషణ భారంగా మారి చేసిన అప్పులు తీర్చలేక ఇక్కడ చేసేది ఏమిలేక గల్ఫ్ బాటను ఎంచుకొంటున్నారు. నకిలీ విజాలతో గల్ఫ్ దేశాలకు పంపుతున్న పలు ట్రావెల్స్ యాజమాన్యం అందినకాడికి డబ్బులు దండుకొని బాధితులకు టోకరావెస్తున్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయి. కొందరికి కంపెనీలో పనులు దొరకిన తగిన జీతభత్యాలు లేవు. మరికొందరు కంపెనీ విజా లేక విజిటింగ్ విజా పై వచ్చినట్లు అక్కడికి చేరుకొన్న తరువాత తెలియగానే చేసేది ఏమిలేక బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదిస్తున్నారు. కుటుంబ సభ్యులకు డబ్బులు పంపలేక, అక్కడ బ్రతకడం కష్టతరమై, పనిదొరకకా నిద్రలేమితో అనారోగ్యపాలు అవుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. కొందరైతే సరైన సమయానికి తిండి దొరకకా అప్పుల ఊబినుండి బయట పడే మార్గం లభించక అతిగా ఆలోచించి మానసికమైన క్షోభకు గురై గుండె పోటుతో మృతి చెందిన వారున్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా చూసినట్లయితే గల్ఫ్ ఏజెంట్ల



సంఖ్య సుమారు 3 నుండి 4 వందలకు పైగా ఉన్నట్లు సమాచారం. వీరందరు ఒక సిండికేట్ గా మారి గల్ఫ్ బాధితుల ఉసురుపోసుకొంటున్నారు. ఒకవేళ ఈ ఎజెంట్ల పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన ఫలితం దక్కదు. ఏజెంట్లు అందరు ఏకమై బాధితులకు చుక్కలు చూపిస్తారు. దింతో గల్ఫ్ ఏజెంట్ల పై పోరాటం చేయలేక బాధితులు ఛతికీలపడిపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయ పరంగా ఎదిగిన ఏజెంట్లు కాలర్ ఎగరేసుకొని దర్జాగా బాధితుల కళ్ళ ముందే తిరుగుతుంటారు. బాధితులు డబ్బులు రాబట్టుకోలేక మనసీకంగా క్రుంగిపోతున్నారు. చేసిన అప్పులు తీర్చడం కోసం వ్యవసాయ భూమి ఉన్నవారు అమ్ముకొని అప్పులు తీర్చుకొంటారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని వారు కూలి నాలి చేసి అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తుంటారు. పిల్లల చదువులకు, కుటుంబ పోషణ కోసం అష్టకష్టాలు పడిన వారి బ్రతుకులు మాత్రం మారడం లేదు. గతంలో ఒక ట్రావెల్స్ పెట్టాలంటే ప్రభుత్వ అనుమతులతో పాటు 50 లక్షల డిపాజిట్, బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉండేది. అంతేగాకుండా గల్ఫ్ పోయే వ్యక్తి నుండి 30 వేలకు మించి డబ్బులు తీసుకోకూడదు. ఇది కేవలంపైకి అధికారికంగా చూపే లెక్కలు మాత్రమే. అనధికారికంగా మాత్రం ఇష్టానూసారంగా డబ్బులు లాగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడం లేదు. ఇదిలా ఉండగా 2017 డిసెంబర్ 27 న గత ప్రభుత్వ హయాంలో ఢిల్లీ కేంద్రంగా ఎన్ ఆర్ ఐ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అప్పటి వరకు కొనసాగుతున్న గల్ఫ్ ట్రావెల్స్ యజమానులు చెల్లించే 50 లక్షల డిపాజిట్ గ్యారంటీని 8 లక్షలకు అప్పటి ప్రభుత్వం కుదించింది. ఇక ఇది అమలుచేయడం తరువాయి రాష్ట్ర వ్యాప్తంగా కేవలం అనుమతి పొందిన ట్రావెల్స్ 2017 లో 44 వరకు ఉండగా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యల్లో పెరిగిపోయాయి. ఇక లైసెన్స్ డిపోజిట్ 8 లక్షలకు చేరగానే ప్రతి జిల్లాలో 20 నుండి 30 వరకు ట్రావెల్స్ అనుమతులతో నడుపుతున్నారు. ఇక అడ్డు అదుపు లేకుండా పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా అనుమతులు లేని ట్రావెల్స్ సుమారు 3 వేల నుండి 5 వేల వరకు ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా పేద, నిరుపేదలను శ్రమదోపిడీకి గురిచేస్తూ, ఆర్థికంగా దెబ్బతిస్తూన్న నకిలీ ఏజెంట్ల పై, అనుమతుల పేరిట చెలామణి అవుతున్న ట్రావెల్స్ యాజమన్యాల పై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని గల్ఫ్ బాధితులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతు న్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. గ్రామానికి చెందిన కొక్కిరాల కిరణ్ రావు, గుజ్జుల అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటపోటీగా జరిగింది. విజేతలకు ప్రభు త్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా గల్లీ బాయ్స్ రూ.5,000లు, రెండవ బహుమతిగా తంగాలన్ రూ. 2,500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ రావు, సిలువేరు రంజీత్, గొట్టే శ్యాం తదితరులు ఉన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తా

**- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**సూర్య హుజూరాబాద్**



పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలో వాకర్స్‌తో సమావేశమై రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. నిరుద్యోగులకు బాసటగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకనై పోరాడుతానని వెల్లడించారు. 34 యేండ్లలో ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించామని చాలా మందికి ఉచిత విద్యతో పాటు వసతి కల్పించామని వారంతా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగలతో పాటు విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు.కొంతమంది తనపై చేస్తున్న దుష్ప్రచారం కేవలం రాజకీయ విమర్శలే అని కొట్టి పారేశారు. విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఉద్దేశంతోనే తాను శాసనమండలి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి గెలిపిస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ యువతకు ఉపాధి మార్గాలు చూపడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.విలువలతో కూడిన విద్యను అందించాలనే తపనతో పెద్దల సభలోకి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నానని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలు తీర్చడంతో పాటు వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.పట్టభద్రులంతా తనను గెలిపిస్తే చట్టాల రూపకల్పనతో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలన ఎజెండాగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## అంగన్ వాడి కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**



సూపర్వైజర్‌లు, సి.డి.పి.ఒ.లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షణలు చేయాలని, ఆంగన్ వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డిలోని ఆంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించి, కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్ వాడీ టీచర్, సూపర్వైజర్ లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థుల బరువు, ఎత్తులను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్దులు నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పని సరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనంలను కలెక్టర్ వంటగదిలో పరిశీలించారు. భోజనానికీ ముందు విద్యార్థులు వారి చేతులను కడిగే పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఒ. తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ముస్లింల భారీ ర్యాలీ

**- మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- బాన్సువాడలో ముస్లిం దుకాణాలు బంద్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**







కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో మహ్మద్ ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన యూపీకి చెందిన స్వామీపై కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం బాన్సువాడ బంద్ నిర్వహించారు. స్వచ్ఛందంగా వ్యాపార దుకాణాలు మూసి ఉంచారు. పూజారిగా పనిచేసే స్వామీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అనంతరం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇరువురిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, దేశంలో అన్నిమతాల సోదరభావంతో మెలుగుతున్నారు.వారు అలాంటి దేశాన్ని ఒక మతం పేరుతో విభజించాలనుకోవడం సరైంది కాదన్నారు. దేశానికి స్వాతంత్యం రావడానికి కారకులైన నాయకులలో ముస్లిం వర్గానికి చెందిన నాయకులు కూడా ఉన్నారనే సంగతిని మరువరాదన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ముస్లింలను టార్గెట్గా ఎంచుకోవడం సరైంది కాదన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరికీ ఏ హక్కులైతే వర్తిస్తాయో ఆ హక్కులన్నీ కూడా ముస్లింలకు వర్తిస్తాయనే సంగతి నేతలందరూ గుర్తెరగాలన్నారు. కావున ఇప్పటికైనా ముస్లింలను తక్కువ చేసి మాట్లాడే పద్ధతులకు స్వస్తి పలికి సోదరభావంతో కలిసి మెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు అబ్దుల్ వాహబ్, ఎజాస్, షాహబ్, దావుద్, మత పెద్దలతోపాటు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## పంట నాశనం చేసిన వ్యక్తి పై ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో పంట చేతికొచ్చే సమ యంలో గుర్తు తెలియని వ్యక్తులు తన పంటను నాశనం చేశారని గ్రామానికి చెందిన రైతు ఎండి. కరీం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన కథనం ప్రకారం గ్రామంలో తనకు గల 11 గుంటల భూమిని బాగు చేసుకుని జీవిస్తున్నానని, ఈ భూమి విషయంలో సమీప బంధువు ఫాతిమాకు, తనకు వివాదం ఉందని అన్నారు. తన భూమిని ఆమె నకిలీ డాక్యుమెంట్‌తో పట్టా చేస్తుందని, ఈ విషయంపై గ్రామంలో పలు మాటలు, పంచాయతీ జరగగా పెద్దమనుషులు ఆ భూమి పై హక్కు తనకే ఉందని చెప్పారని అన్నారు. దీంతో ఆమె ఆ భూమిని అమరేందర్ రెడ్డి అనే న్యాయవాదికి పట్టా చేసిందని అన్నారు. కాగా తన 11 గుంటల పండిన పంటపై గడ్డి మందు కొట్టడంతో పంట పూర్తిగా నష్టం అయిందని, తనకు 30 వేల రూపాయలు నష్టపోయానని అన్నారు. న్యాయవాది పైనే తన అనుమానం అని, తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 16 అక్టోబర్ 2024




# పశు సంపదను పెంపొందించుకొని పాడి పరిశ్రమను కాపాడుకోవాలి

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమంను పలు శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మారుతున్న వ్యవహార శైలికి పశుసంపదను పెంపొందించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 85 వేలకు పైగా గేదెలు, ఆవులున్నాయని, సంఖ్య తక్కువ ఉందని పాడి పరిశ్రమను పెంపొందించడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలన్నారు. గ్రామాల్లో పాల ప్యాకెట్లు కొనుగోలు పరిస్థితిలో ప్రజలంతా ఉన్నారని, వాటి వాడకం నుండి దూరం వచ్చేలా పాడి పరిశ్రమను తీసుకురావాలన్నారు. ప్రభుత్వం కూడా తోడ్పాటున



అందిస్తుందని, జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రైతులను గతంలో కెసిఆర్ కేటీఆర్ ఆగం చేశారని, గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమి లేదని, రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుకు రుణమాఫీ చేసామని, సాంకేతికపరంగా ఇబ్బందులు ఉండి కొంతమంది రుణమాఫీ ఆగిపోయిందని, త్వరలో వారందరివి కూడా రుణమాఫీ అవుతాయన్నారు. నాలుగు లక్షల మందికి రేషన్ కార్డులు ఇవ్వని ప్రభుత్వం బీఆర్ఎస్ే అని అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి, రైతులకు మేలు చేస్తారన్నారని పేర్కొన్నారు.



# ఆండాలమ్మ వారికి ఒడి బియ్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**



శ్రీశాల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆండాలమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో సిరిసిల్లలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతుండగా ఆండాలమ్మ వారికి ఒడి బియ్యం సమర్పణ కార్యక్రమం జరిగింది. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు భారీగా తరలివచ్చి ఆండాలమ్మ వారికి ఒడి బియ్యం,చీరలు సమర్పించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని పునీతులయ్యారు.ఈ సందర్భంగా మహిళలు అమ్మవారి ఒడి బియ్యం పోసేందుకు బారులు తీరారు.నేడు సాయంత్రం పొన్నసేవపై స్వామివారు ఊరేగనున్నారు.గురువారం రోజున రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఇసుక రవాణాకు అనుమతించాలని తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలంలో ప్రభుత్వ పనులకు,స్థానిక అవసరాలకు ఇసుక కొరత ఉండడంవల్ల పనులన్నీ ఆగిపోయి ఇబ్బందికరంగా ఉందని ఇసుకను అనుమతించాలని మండల తాసిల్దార్ జయంత్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోని,మండల కాంగ్రెస్ నేతలు. వినతిపత్రం అందించిన వారిలో మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,పెద్దూరి తిరుపతి,ఏఎంసి డైరెక్టర్ పొన్నం పర్శరాములు, ఆసాని రామిరెడ్డిలు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



దురదృష్టవశాత్తు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ సహాయనిధి అండగా నిలుస్తుంది అని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయబడ్డ చెక్కులను ఆమె పలువురు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పేద ప్రజల కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించే వారితో పాటు అర్హులైన పేద వారికి సహాయ నిధి నుండి సహాయ సహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ లబ్ధి చేకూరేలా సహకారం అందిస్తున్న స్థానిక శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావుకు ఈ సందర్భంగా చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు లక్ష్మీనారాయణకు 17500, స్వప్నకు 14000, పవన్ కుమార్ కు 5500 రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా సీఎం రిఫండ్ లబ్ధిదారులు మాట్లాడుతూ కుటుంబం ఆర్థికంగా నష్టపోయిన సందర్భంలో ఈ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కుల పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, చెక్ లు మంజూరయ్యేలా సహకరించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు తోపాటు పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణికి కృతజ్ఞతలు తెలిపారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఏజిపికి సన్మానం

**సూర్య వేములవాడ**



వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎజిపిగా నియమితులైన పుప్పాల భానుకృష్ణను మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఇరుకుల్ల అశ్విన్, కో కన్వీనర్ జెట్టి శేఖర్, న్యాయవాదులు విద్యాసాగర్ రావు, పిట్టల మనోహర్, పొత్తూరి అనిల్ కుమార్, పురుషోత్తం, కమటం అంజయ్య, గుండా రవి, రాజూరి రమేష్, రేగుల రాజ్ కుమార్, బొజ్జ నరేష్,కనికరపు శ్రీనివాస్, గుడిపెల్లి మహేష్, మహిళ న్యాయవాది పావనితో పాటు తదితరులు ఉన్నారు.

# బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి సాయం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని గణేష్ నగర్‌కు చెందిన కోడం హరికిషన్ కుమారుడు బోన్ క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్నాడు. పేదరికంలో ఉన్న తమకు వైద్య చికిత్స ఖర్చులు భరించే శక్తి లేదని హరికిషన్ వాపోయారు.తమ కుమారుడిని ఆదుకోవాలని బాలుడి తండ్రి జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించి ఒక లక్ష 42 వేల చెక్కు మంజూరు చేశారు.జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.

# ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులకు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా వేములవాడ పట్టణానికి చెందిన బుస్స దశరథం, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా సిద్దాంశెట్టి వేణు గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులను కాంగ్రెస్ నాయకులు పీర్ మహమ్మద్, పులి రాంబాబు, ముప్పిడి శ్రీధర్, వలి మొహమ్మద్, రవి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి

- డీఈఓ కు వినతి పత్రం అందజేత
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని మంగళవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్‌కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృశ్య మండలంలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన నూతన ఉపాధ్యాయుల చేత భర్తీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు స్వామి ఉన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన బి ఆర్ ఎస్ నేత

**సూర్య గంభీరావుపేట**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను గంభీరావుపేట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కమ్మరి రాజారాం మంగళవారం రోజున హైదరాబాదు నందిని నగర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మండల సమస్యలు వివరించారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున భారత దేశ శాస్త్రవేత్త మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను అధ్యాపక బృందం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన అభ్యర్థికి సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన కలకుంట్ల రవి డిఎస్సి ఫలితాల్లో లాంగ్వేజ్ పండిట్ (తెలుగు) ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామస్తులు రవికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి దిలీప్ కుమార్, తిక్కల రాజు, జింక సుధాకర్, జింక రాజేందర్, పుల్కాం మల్లేశం,జింక అనోక్, బొల్లం శ్రీనివాస్, కోల శ్రీనివాస్, గొట్టిముకుల శేఖర్, అక్కెనపల్లి శంకరయ్య, కొమ్ము బీమశంకర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**



చిన్నలింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన రేగుల జ్యోతి రూ. 27.000,చెప్యాల లత 21000,ఎస్.రమ్య 5500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన స్థానిక నాయకులు. నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న నాయకులు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే.మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ మాజీ ఎంపీటీసీ బైర్నేని రాములకు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్దిదారులు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ నారాయణ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల వెంకటేష్,రేగుల ఎల్లయ్య,బోలవేణి అనిల్,మరిపల్లి మల్లికార్జున్,గుగ్గిరం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంపై కోపాన్ని.. పేదలపై చూపడమెందుకు..?

## - వైద్యం ప్రజలకు సక్రమంగా అందించండి - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపక్షంపై కోపం ఉంటే మాపైనే తీర్చుకోవాలని, పేద ప్రజలపై ఆ కోపాన్ని చూపడం ఎందుకని హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించి పలువురు గర్భిణీ స్త్రీలను పరామర్శించారు. సోమవారం మత్తు డాక్టర్ లేక ఆపరేషన్లు నిలిచి ఇబ్బంది పడ్డ గర్భిణీ స్త్రీల సమస్యలపై మీడియా లో వార్తలు రాగా స్పందించి ఆయన డాక్టర్లతో మాట్లాడి ఆపరేషన్లు జరిగేలా చర్యలు తీసుకు న్నారు. మంగళవారం ఆయన ఆసుపత్రిని సందర్శించి డాక్టర్లతో పలు విషయాలపై చర్చిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైద్యులు భగవంతునితో సమానమని, అలాంటి పేద ప్రజలు వైద్యానికి వస్తే వారి పట్ల నిర్లక్ష్యం చూపరాదని అన్నారు. ఆపరేషన్లు ఆలస్యమైన నేపథ్యంలో అలాంటి సంఘటన పునరావృతం కాకుండా వైద్యులు చూసుకోవాలని అన్నారు. పవిత్రమైన వృత్తి అయిన డాక్టర్లు ప్రజలకు సేవలు అందించాలని, సరైన సమ యంలో గర్భిణీ స్త్రీలకు శస్త్ర చికిత్స జరగక పోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ ప్రజలకు వైద్యం అందించ డంలో ఎలాంటి అలసత్వం పనికిరాదని అన్నారు. వైద్యులపై తమకు గౌరవం ఉందని, వారు కూడా ఆ గౌరవం కాపాడుకునే విధంగా ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ హుజురాబాద్ ప్రభుత్వ వైద్యశాల ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించ రాదని అన్నారు.

**ప్రజలకు ప్రయోజనం కలిగించే పథకాలు కొనసాగించాలి**




రాష్ట్రంలోని పేదలకు అత్యంత ప్రయోజనం కలిగించే కేసిఆర్ కిట్, ఇతర పథకాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనం కోసం కేసిఆర్ కిట్ పథకంతో పాటు, ఆడపిల్ల పుడితే రూ. 13000, మగ పిల్లాడు పుడితే రూ. 12000 కుటుంబ సభ్యులకు అందించే వారని, గర్భిణీలకు న్యూట్ర ిషన్ కిట్లు ఇచ్చేవారని, ఇంతే కాకుండా ప్రసవిం చిన తల్లిని, పిల్లలను ప్రభుత్వ ఖర్చుతో వాహ నంలో ఇంటి వద్ద దిగబెట్టేవారని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజలకు మంచి చేసే పథకాలను కొనసాగించాలి తప్ప కేసిఆర్ పై కోపంతో ఆ పథకాన్ని నిలిపివేయడం సరికా దని అన్నారు. ఒకవేళ మాజీ సీఎం కేసీఆర్ పై కోపం ఉంటే ఆ పథకం పేరు మార్చి ఇందిరమ్మ కిట్ అని, రాజీవ్ కిట్టని, లేకపోతే రేవంత్ రెడ్డి కిట్టని పేరు పెట్టుకొని కొనసాగిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈ పథకం కొనసాగిస్తే మాజీ సీఎం కేసీఆర్ కు పేరు వస్తుందనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉండడం వల్లనే ఈ పథకం అమలు ఆపివే సిందని అన్నారు. మాకు కావలసింది మా అధినేత కేసిఆర్ కు పేరు కాదని, ప్రజల ప్రయోజనమే ముఖ్యమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు స్పందించి బహుళ ప్రయోజనకరమైన కేసిఆర్ కిట్టు పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైద్య వ్యవస్థ పూర్తిగా కుంటుపడిపోయిందని అన్నారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రి చూసిన పేదలకు సరైన సమయంలో సరైన వైద్యం చికిత్సలు దొరకడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పేదల పట్ల జాలి, దయ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే పథకాలు కొనసాగించి పేదలను ఆదుకోవాలని కోరారు.

**డాక్టర్లతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమావేశం**

వైద్యం అందక ఆపరేషన్లు నిలిచిన సంఘటన పై మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమన్వయంతో పని చేసి పేద ప్రజలకు సరైన వైద్యం అందించాలని, ఎలాంటి అసౌకర్యాలు ఉన్న తన దృష్టికి తీసుకొ ని రావాలని, అందరం కలిసి పేదలకు వైద్యం అందించడంలో సఫలీకృతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు తొగరు సదానందం, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉమామహేశ్వర్, మారేపల్లి సుశీల, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, నాయకులు ఎండి. ఇమ్రాన్, కొండ నరేష్, పంజాల కృష్ణ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంవో సుధాకర్ రావు, ఏవో నారాయణ రెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, జమ్మికుంట ఆర్ఎంఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపు

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపు

## -గౌడ కులస్తులకు ఉపాధి కల్పన కోసం ఈత చెట్ల పెంపకానికి చర్యలు

## -ఐ.డి. ఓ.సి. లో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వం విప్

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

గత ప్రభుత్వాలు పాటించిన ఆర్థిక విధానాల వల్ల ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 200 మంది గీత కార్మికులకు సిరిసిల్ల నియోజకవర్గంలో కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గీత కార్మికులు ఈత చెట్లు,తాడి చెట్లు ఎక్కి ప్రమాదాల వల్ల వైకల్యం పొందడం, ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, దీనిని నివారించే ందుకు సాంకేతికంగా ఒక కిట్ ను తయారు చేసి, దానికి కాటమయ్య రక్షణ కిట్టు పేరుతో పంపిణీ చేస్తున్నామని అన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల, వేములవాడ లో



పర్యటించాల్సి ఉందని, ఢిల్లీలో వచ్చిన కార్యక్రమం వల్ల అప్పుడు సీఎం రావడం కుదర లేదని, వచ్చే నెలలో సీఎం రేవంత్ జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ఆర్థి కంగా రాష్ట్ర చాలా దెబ్బతిందని, ప్రతి నెలా వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్ల అప్పుల వడ్డీలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం అంశంలో వెనుకాడటం లేదని అన్నా రు. ఆర్థిక లీకేజీలను, ఆడంబరాలను అరికడ ుతూ ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున ్నామని అన్నారు.గీత కార్మికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ భూములలో సామూహికంగా పెద్ద ఎత్తున ఈత చెట్లు పెంచే అవకాశాలను పరిశీలించి ఆ దిశగా చర్యలు చేపడతామని ప్రభుత్వ విప్ తెలిపారు. కాలు వలకు ఇరు వైపులా ఈత చెట్లు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఈత, తాటి చెట్లను పెంచాలని అన్నారు. జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన కాటమయ్య రక్షక కవచ కిట్లను వినియోగించుకోవాలని కోరారు.సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రాణి మాట్లాడుతూ, తన చిన్నతనంలో తాటి చెట్టు పై నుంచి గీత కార్మికుడు ప్రమాదానికి గురై మరణించడం గమనించానని, ప్రభుత్వం అందిస్తున్న కాట మయ్య రక్షక కవచ కిట్ల పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, బీ.సి సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, అబ్కారీ శాఖ అధికారి పంచాక్షరీ, ప్రజా ప్రతినిధులు, లబ్ధి దారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న

# పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ

**సూర్య మల్యాల..**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనే యస్వామి వారిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర పి ఏ సి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలసి దర్శించుకున్నారు ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామకృ ష్ణారావు ఏ ఈ ఓ అంజయ్య ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ప్రధాన అర్చకులు చిరంజీవి,రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# మిడ్ మనేరులో వివాహిత మృతదేహం లభ్యం

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఆరేపల్లి పరిధిలోని మిడ్ మానేరు బ్యాక్ వాటర్ లో గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైంది. మృతి చెందిన మహిళ 25-30 వయస్సు, వివాహితగా పోలీసులు గుర్తించారు. కళ్ళజోడు, డార్క్ బ్లూ, రెడ్ కలర్ పంజాబీ డ్రెస్‌తో మృతదేహం ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా ఇట్టి గుర్తుతెలియని శవం యొక్క వివరాలు తెలిస్తే వేములవాడ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

# నూతన టీచర్లకు ఆప్షన్స్ ద్వారా పోస్టింగ్స్

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని డీఎస్సీ పరీక్ష ద్వారా ఎంపికైన 132 మంది నూతన టీచర్లకు జిల్లాలో ఖాళీగా గల పోస్టులకు ఆప్షన్స్ ద్వారా కేటాయిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన టీచర్లకు పోస్టింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్ష ద్వారా నూతనంగా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, వ్యాయామ ఉపాధ్యాయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అక్టోబర్ 9న నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎంపికైన 132 మంది నూతన టీచర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ కేటాయించడం జరుగుతుందని, వీరు అక్టోబర్ 16న కేటాయించబడిన పాఠశాలలో జాయిన్ కావాల్సిందిగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ , సంబంధిత అధికారులు, నూతన ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# గిర్రవెని కుంటకు గండి, వృధాగా పోతున్న నీరు

## - పట్టించుకోని అధికారులు

**సూర్య కోనరావుపేట**

వ్యవసాయానికి గ్రామాల్లో చెరువులు ,కుంటలు ప్రధానాధారం.భారీ వర్షాలకు చెరువులు ,కుంటలు నిండు కుండల మారడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.కానీ కోనరావుపేట మండలంలోని ధర్మారం లో గిర్రవెనికుంట తూము దగ్గరలో గండి పడడంతో నీరంతా వృధాగా పోతుంది.గత సంవత్సరం కూడా నీరంతా వృధాగా పోయి కుంట ఎండి పోవడంతో నీరు లేక పంటలు పండక ఎండి పోవడం జరిగిందని రైతులు ఆవేదన చెందారు. ఈ కుంట క్రింద సుమారు 50 ఎకరాల ఆయకట్టు సాగుచేస్తున్నారు.సగానికి పైగా కుంట లోని నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే వచ్చే పంటపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కుంట క్రింద రెండు గ్రామాలకు చెందిన రైతుల భూములున్నాయని నీరు అంతా దిగువకు పోయాక మేము ఎలా బ్రతికేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కుంటకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి నీటి వృధాను తగ్గించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## - కుంటకు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

**- బొంగు దేవయ్య ,రైతు ధర్మారం**



కుంట నుండి గత సంవత్సరం లో కూడ నీరు వృధాగా పోయి ఎండిపోయింది. ఈ సారి కూడా నీరు వృధాగా పోతుంది. అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదు.ఇప్పటికైనా జిల్లా అధికారులు నీరు వృధాగా పోకుండా కుంటకు మరమ్మత్తు చేయగలరు.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**అక్టోబరు 7 - అక్టోబరు 13**

- భౌతిక శాస్త్రంలో విశేష సేవలు అందించిన శాస్త్రవేత్తలు జాన్ హెూప్‌ఫీల్డ్, 'గాడ్ ఫాదర్ ఆఫ్ ఏఐ' జెఫ్రీ హింటన్‌కు ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది.
- అణ్వస్త్రాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న నిహన్ హిడంక్యోకు ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతికి ఎంపికైంది.
- బంగ్లాదేశ్‌లోని ఈశ్వరీపూర్‌లో ఉన్న జెశోరేశ్వరీ కాళీమాత ఆలయానికి భారత ప్రధాని నరేంద్రమోదీ బహూకరించిన కిరీటం చోరీకి గురైంది.
- 'డోరేమాన్'కు డబ్బింగ్ చెప్పిన నోబుయో ఒయామా కన్నుమూశారు.
- బీరూట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు.
- దక్షిణ కొరియాకు చెందిన రచయిత్రి హన్ కాంగ్‌కు సాహిత్యంలో నోబెల్ పురస్కారం లభించింది.
- ప్రొటీన్లపై జరిపిన పరిశోధనలకు గానూ రసాయన శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ పురస్కారం దక్కింది. డేవిడ్ బేకర్, డెమిస్ హస్సబిస్, జాన్ జంపర్‌కు ఈ ఏడాది అవార్డుకు ఎంపిక చేశారు.
- నిమా రింజి షెర్పా రికార్డు క్రియేట్ చేశాడు. 18 ఏళ్ల వయసులోనే 14 పర్వతాలను అధిరోహించాడు.
- మైక్రోఆర్ఎన్ఏను కనుగొన్న అమెరికా శాస్త్రవేత్తలు విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రవ్‌కున్‌కు వైద్య శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది.
- మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు నాలుగు రోజుల భారత పర్యటన నిమిత్తం ఢిల్లీకి చేరుకున్నారు. 'మాల్దీవులకు అవసరం వచ్చిన ప్రతి సారి భారత్ స్నేహహస్తం అందిస్తోంది. తమ దేశ ఆర్థికాభివృద్ధిలో భారత్‌ది ఎంతో కీలక పాత్ర' అని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు అన్నారు.
- ఉప్పల్ స్టేడియం లో బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ 20 ఓవర్లలో 297 పరుగుల రికార్డు స్కోరు సాధించింది. ఇంటర్నేషనల్ టీ20 చరిత్రలో ఫుల్‌టైమ్ మెంబర్స్ ఆడే దేశాలలో ఇదే అత్యుత్తమ స్కోరు. (మంగోలియాపై నేపాల్ 314/3 పరుగులు చేసినా ఆ రెండూ ఇంకా అసోసియేట్ దేశాలుగానే ఉన్నాయి)




## జాతీయ చలనచిత్ర అవార్డులు

జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో రాష్ట్రపతి సత్కరించారు. బెస్ట్ చైల్డ్ అవార్డు శ్రీపత్‌కు దక్కింది. ఏఆర్ రెహమాన్‌కి జాతీయ చలనచిత్ర పురస్కారం లభించింది. ఇది రెహమాన్‌కి ఏడో జాతీయ చలనచిత్ర పురస్కారం కావడం విశేషం. పొన్నియన్ సెల్వన్ -1 చిత్రానికి బ్రహ్మాస్త్ర చిత్రానికి రజత కమలం అవార్డు, ఉత్తమ హిందీ చిత్రం గుల్‌మొహర్‌కు ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా రాహుల్ వీ చిట్టెల అవార్డును అందుకున్నారు. ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యమేనన్ '(తిరుచిత్రబలం), ఉత్తమ నటిగా మానసి ఫరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డులను అందుకున్నారు. ఉత్తమ తెలుగుచిత్రం (కార్తికేయ2) నుంచి దర్శకుడు చందూ




ముండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ అందుకున్నారు. కోవిడ్ 19 కారణంగా అవార్డులు ఆలస్యమైన విషయం తెలిసిందే. మలయాళ చిత్రం అట్టంకు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు దక్కింది.

- వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జాతీయం

**అక్టోబరు 7 - అక్టోబరు 13**

- దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా కన్నుమూశారు.
- టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు.
- 90 స్థానాలు ఉన్న హర్యానా అసెంబ్లీలో బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 37 సీట్లకే పరిమితమైంది. ఈ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ వరుసగా రాష్ట్రంలో మూడోసారి అధికారం చేపట్టబోతోంది. నయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.
- భారత మాజీ క్రికెటర్ అజయ్ జడేజా నవానగర్ రాజ్యపు మహారాజుగా సింహాసనాన్ని అధిష్ఠించారు.
- 19వ ప్రపంచ ఆకలి సూచీ-2024లో భారత్ 105వ స్థానంలో ఉంది. ఐర్లాండ్‌కు చెందిన కంసర్న్ వరల్డ్ వైడ్, జర్మనీకి చెందిన వెల్త్ హంగర్ లైఫ్ సంస్థలు



సంయుక్తంగా ఈ సూచీని విడుదల చేశాయి. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంక, అంతర్గత సంక్షోభాలను ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్, మయన్మార్‌తో పాటు నేపాల్ లాంటి మన పొరుగు దేశాలు ఈ సూచీలో భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉన్నాయి. ఈ సూచీలో భారత్‌ను 29.3 స్కోర్‌తో




'ఆందోళనకర' విభాగం లో చేర్చారు. చైల్డ్ వేస్టింగ్ రేటు (పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం)లో 18.7 శాతంతో ప్రపంచంలోనే భారత్ మొదటి స్థానంలో ఉంది. చైల్డ్ స్టంటింగ్ రేట్ (పిల్లల్లో వయసుకు తగ్గట్టుగా ఎదుగుదల లేకపోవడం) భారత్‌లో 35.5 శాతం ఉండగా, ఐదేళ్ల లోపు చిన్నారుల మరణాల రేటు 2.9 శాతంగా ఉంది.

- 'హిజ్బ్-ఉత్-తహ్రీర్' సంస్థను కేంద్రం ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. దానిని దేశంలో నిషేధిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేసింది.
- జమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను కేరళ ప్రభుత్వం వ్యతిరేకించింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ ప్రభుత్వం కోరింది.
- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన తో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది.
- ఆర్బీఐ వరుసగా పదోసారి రెపో రేటును 6.5 శాతంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ ద్రవ్యపరపతివిధానంలో ప్రకటించారు.
- హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 39.94 శాతం ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ పార్టీకి 39.09 శాతం ఓట్లు పడ్డాయి.
- పదేళ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ ఎన్నికల్లో ఇండియా కూటమికి 90 స్థానాలకు గానూ 49 స్థానాలలో గెలిచింది.
- 2017 ఫిబ్రవరి 15వ తేదీన పీఎస్ఎల్వీ-సీ37ను లాంచ్ చేశారు. దాంట్లో కార్టోశాట్-2డీని ప్రధాన పేలోడ్‌గా తీసుకెళ్లారు. 103 శాటిలైట్లను కో-ప్యాసింజెర్స్‌గా తీసుకెళ్లారు. 104 ఉపగ్రహాలను ఒకేసారి నింగిలోకి పంపి ఆ పరీక్ష ద్వారా ఇస్రో చరిత్ర సృష్టించింది. శాటిలైట్లను నిర్దేశిత కక్ష్యలో విడిచిపెట్టిన తర్వాత ఆ రాకెట్‌కు చెందిన అప్పర్ స్టేజ్ పీఎస్4 కూడా కక్ష్యలోనే ఉండిపోయింది. ఆ స్పేస్ విడిభాగం ప్రస్తుత ఆర్బిటాల్ ఆల్టిట్యూడ్ తగ్గిపోవటం, భూ వాతావరణంలో ఉన్న ఆయస్కాంత శక్తి క్షీణించటంతో అక్టోబర్ ఆరో తేదీన పీఎస్ఎల్వీ రాకెట్ ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో కూలిపోయింది.

# విద్య, ఉద్యోగ సమాచారం




### పీఎం ఇంటర్న్ షిప్ పథకం

పీఎం ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు కేంద్రం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇంటర్న్ షిప్ చేయాలనుకునే నిరుద్యోగులు ముందుగా వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి. ఇలా చేసుకున్న వారికి కేంద్రం దేశంలోనే టాప్ కంపెనీల్లో ఏడాదిపాటు ఇంటర్న్ షిప్ చేసే అవకాశం కల్పిస్తుంది. నెలకు రూ.4500 కేంద్రం, మరో 500 సదరు సంస్థ ట్రైనీలకు చెల్లిస్తాయి. అదేవిధంగా ఏడాదిలో ఒకసారి 6 వేల రూపాయలను ఇన్సిడెంటల్ ఎక్స్‌పెన్స్‌గా చెల్లిస్తారు. అంతేగాక ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద ప్రతి ఇంటర్న్‌కు బీమా కవరేజీ కల్పిస్తారు.

**అర్హతలు**

పీఎం ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు కేంద్రం ఈక్రింది అర్హతలను నిర్ణయించింది.

- అభ్యర్థి ఎలాంటి ఫుల్ టైమ్ కోర్సులకు దరఖాస్తు చేసుకుని ఉండకూడదు.
- అభ్యర్థుల వయస్సు 21 నుండి 24 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ITI నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా BA, BSc, BCom, BCA, BBA లేదా BPharm వంటి డిగ్రీని కలిగి ఉండాలి.
- ఎక్కడా ఫుల్ టైమ్ ఉద్యోగం చేస్తూ ఉండకూడదు.
- కుటుంబంలో తల్లితండ్రులు కానీ, భార్య లేదా భర్త కానీ ప్రభుత్వ ఉద్యోగులై ఉండకూడదు.
- కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.8లక్షలకు మించి ఉండకూడదు.
- ఆన్‌లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్‌లలో నమోదు చేసుకున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

**ఎలా దరఖాస్తు చేయాలి?**

దశ1: అధికారిక వెబ్‌సైట్ apminternship.mca.gov.inకి వెళ్లండి.

దశ 2: రిజిస్ట్రేషన్ ఎంచుకోవడానికి హెూమ్‌పేజీలో క్రిందికి స్క్రోల్ చేయండి. రిజిస్ట్రేషన్ పేజీని చేరుకోవడానికి లింక్‌పై క్లిక్ చేయండి.




దశ 3: ఇక్కడ మీ వివరాలను నమోదు చేసి, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయాలి. ఆపై ఫారమ్‌ను సమర్పించడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను పూర్తి చేయండి.

**దరఖాస్తు రుసుముః**

రిజిస్ట్రేషన్ లేదా దరఖాస్తు కోసం ఎటువంటి రుసుము ఉండదు. అభ్యర్థి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత, బయోడేటా పూర్తి వివరాలతో రూపొందించడం జరుగుతుంది. దరఖాస్తుదారులు వారి ఎంపికను బట్టి కనీసం ఐదు ఇంటర్న్‌షిప్ స్థానాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**స్టైపెండ్**

పథకం కింద, ఇంటర్న్‌షిప్ 12 నెలల వ్యవధిలో నెలవారీ రూ. 5,000 స్టైఫండ్‌ను అందుకుంటారు. నెలవారీ స్టైఫండ్‌తో పాటు, ఇంటర్న్‌షిప్ సమయంలో యాదృచ్ఛిక ఖర్చులను కవర్ చేయడానికి ఇంటర్న్ రూ. 6,000 వన్-టైమ్ ఫైనాన్షియల్ గ్రాంట్‌ను కూడా అందిస్తారు.

దేశంలోని అగ్రశ్రేణి 500 కంపెనీలు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందిస్తుస్తుండటంతో ఇంటర్న్‌షిప్ స్కీమ్ పోర్టల్ ప్రారంభించిన 24 గంటల్లో నమోదు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య 1,55,109కి చేరుకుంది.

### ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పొడిగింపు

భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే జోన్లలో 11,558 ఖాళీల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు జారీచేసిన నోటిఫికేషన్‌కు దరఖాస్తు గడువును పొడిగిస్తూ ఆర్ఆర్‌బీ ప్రకటనను విడుదల చేసింది. దరఖాస్తు గడువును అక్టోబర్ 20, 2024వ తేదీ వరకు పొడిగించారు. 3,445 అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులకు దరఖాస్తు గడువు అక్టోబర్ 20తో ముగియనుండగా దానిని అక్టోబర్ 27వ తేదీ వరకు పొడిగించారు.

### నవంబర్ 3న మెగా డీఎస్సీ నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ-2024 నోటిఫికేషన్‌కు మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నవంబరు 3న ప్రకటన జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జరుగుతున్న 'టెట్' పరీక్షల ఫలితాలు నవంబరు 2వ తేదీన ప్రకటిస్తారు. టెట్ ఫలితాలు వెలువరించిన మరుసటి రోజే మెగా డిఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

డిఎస్సీ 2024 సిలబస్ విషయంలో అంతర్జాలంలో వస్తున్న సమాచారంతో కొంత గందరగోళం నెలకొంది. సిలబస్ మారిందని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని గత నోటిఫికేషన్ ప్రకారంగానే సిలబస్ ఉంటుందని, ఎలాంటి మార్పులు లేవని, పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని అధికారులు స్పష్టత ఇచ్చారు.

### సీటెట్ 2024 పరీక్ష డిసెంబర్ 14న

సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) 2024 పరీక్ష డిసెంబర్ 15వ తేదీన పరీక్ష జరగాల్సి ఉంది. ఐతే దీనిని డిసెంబర్ 14 (శనివారం)వ తేదీన నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్ విధానంలో ఓఎమ్మార్ ఆధారితంగా సీటెట్ పరీక్ష నిర్వహించనున్నారు.

# న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే విధంగా పని చేస్తాను

## - మాజీ మేయర్,ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే విధంగా పని చేస్తానని మాజీ మేయర్,ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ లో జిల్లా న్యాయస్థానంలో బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేసి వారి మద్దతును ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ నా రాజకీయ ప్రస్థానం ఇదే కరీంనగర్ కోర్టు నుండి ప్రారంభం అయిందని నాకు ఈ సమాజంలో గుర్తింపును రాజకీయంగా ప్రోత్సాహం కూడ ఈబార్ అసోసియేషన్ నాకు ఇచ్చిందని ఇప్పుడు ఎమ్మెల్సీగా కూడ ఈ బార్ సభ్యుల సహకారం అలాగే ఉండాలని కోరుతున్నానని వారు అన్నారు. అలాగే బాధ్యత కలిగిన పౌరునిగా ఓటు హక్కును వినియోగించుకోవడం మన ప్రాథమిక హక్కు మీరు వేసే ఓట్లు పట్టభద్రుల జీవితాలలో ఒక భరోసా కల్పిస్తుందని. 2021 నవంబర్ లోపు డిగ్రీ పూర్తి అయినా వారందరూ వచ్చే నెల ఆరోవ తారీకు లోపు పట్టభద్రులు ఓటరుగా నామోదు చేయించుకోవాలి ఈ నియోజకవర్గ పరిధిలో అన్ని అన్ లైన్ సెంటర్లలో లేద మా కార్యాలయంల కానీ ఓటర్ యొక్క ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్



ప్రతులు మా అఫిస్ అందజేస్తే మేమే ఆన్లైన్ లో ఎంట్రీ చేస్తామని వారు తెలియజేశారు. కాబట్టి డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్లుగా నామోదు చేసుకోవాలని పోయినసారి నామోదు చేసుకొని ఓట్లు వేసినవారు కూడ మళ్ళీ ఈసారి కూడ నామోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడిగా మిలో ఒకడిగా నాకు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల, నిరుద్యోగుల, సమస్యల మీద ఒక అవగాహన కలిగిన వ్యక్తిగా వాటి పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని ఈ నాలుగు జిల్లాలకు చెందిన పట్టభద్రుల, నిరుద్యోగుల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాను అని అన్నారు. అదేవిధంగా కరీంనగర్, నిజామా బాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతిఒక్క పట్టభద్రుడికి దేశంలో ఎక్కడ లేనటివిధంగా కేవలం ఒక్క రూపాయకే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాను ఎందుకంటే నిరుద్యోగులు మరియు ప్రయివేట్ ఉపాధ్యాయులు, డిగ్రీలు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగులు లేక ఇతర ప్రయివేట్ సంస్థలలో పనిచేసే వారి సమస్యలు నాకు తెలుసు చాలీచాలని జీతాలతో వారు జీవితాన్ని నెట్టుకొస్తున్నారు అలంటి వారికి వారు పనిచేసే ఏసంస్థ కూడ వారికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయించారు అలాంటి పరిస్థితిలో వారికి అరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆ కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అందుకే నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారందరికీ కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయించి వారికి ఒక భరోసా కల్పిస్తునాని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయ వాదులు సర్దార్ రవీందర్ సింగ్ కు సన్మానం చేసి న్యాయవాది సంకె దేవకిషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఖర్చులకు 10116/- విరాళా లం అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలు రాజుకుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, న్యాయ వాదులు అనీల్, తవుటు మురళి, పురెల్ల రామ ులు, విక్రం, సాదవేణి వినాయ్, మిరియల్ కర్ మునిందర్, కనకం వంశి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ ఉన్నారు.

# ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్సీ బరిలో

## - కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కడారి అనంతరెడ్డి

## - ప్రభుత్వ, ప్రవేట్ ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ, అధ్యాపకులకు సంబంధించిన విషయాలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అన్నారు. మంగళవారం తిమ్మాపూర్లోని వాగేశ్వరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల లోని అధ్యాపకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీచర్ ఎమ్మెల్సీగా గెలిపించి ఆశీర్వదిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యారంగ సమస్యల పరిష్కారా నికి మొదటి ప్రాధాన్యతనిస్తానన్నారు. 1986 నుంచి 39 సంవత్సరాలుగా కరీంనగర్, జగి త్యాల జిల్లాల్లో మానేరు విద్యాసంస్థలను నెలకొల్పి వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించానని, సేవ రంగంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ సమాజంలో పాలుపంచు కున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్సీగా ఎన్నికైతే నాణ్యమైన, విలువలతో కూడిన విద్య కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కేజీ నుంచి పీజీ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యారంగానికి పెద్దపీట వేసే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయింపజేసి నాణ్యమైన విద్యను సమాజానికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నవం బర్ 6 లోపు అధ్యా పకులు తమ ఓటును నమో దు చేసుకోవాలని కోరుతూ వారికి ఓటు నమోదు రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, విజన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తుమ్మల రమేశ్ రెడ్డితో పాటు నవక్రాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు యూసుఫ్‌ను వెంటనే విడుదల చేయాలి

## -జైల్లో జర్నలిస్టు యూసుఫ్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**సూర్య కొత్తపల్లి**

జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టడం అన్యాయమని, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతిరెడ్డి, బాపురావు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు కరీంనగర్ జిల్లా జైల్లో ఉన్న జర్నలిస్టు యూసుఫ్ ను కలిసారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన విషయాలను జర్నలిస్టు యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఇతరుల కేసులో తనను ఇరికించారని, తాను ఏ తప్పు చేయలేదని, పోలీసులు కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని జర్నలిస్టు యూసుఫ్



చెప్పారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీసులు ఇటీవల తమ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని,అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# నిరుద్యోగులకు బాసటగా ఉంటా హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి ప్రచారం

**సూర్య హుజురాబాద్**



ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని నిరుద్యోగులకు బాసటగా ఉంటానని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ ను కలిసి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేశారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. 34 ఏండ్ల లో ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించామని, చాలా మందికి ఉచిత విద్యతో పాటు వసతి కల్పించామని, వారంతా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. కొంత మంది తనపై చేస్తున్న దుష్ప్రచారం కేవలం రాజకీయ విమర్శలేనని అన్నారు. విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతోనే తాను శాసనమండలి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించి గెలిపిస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ యువతకు ఉపాధి మార్గాలు చూపడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టభద్రులంతా తనను గెలిపిస్తే చట్టాల రూపకల్పనతో పాటు నిరుద్యోగ సమస్య నిర్మూలన ఎజెండాగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, రాజిరెడ్డి, ఉమా శంకర్, సంపత్, పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

# నిధుల విడుదలకు కృషి చేస్తా

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత నిధుల విడుదల కోసం కృషి చేస్తానని టిపిసిసి ఎస్సి డిపార్ట్ మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి తిప్పా రపు సంపత్ అన్నారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ రెండో విడత దళిత బంధు దళితుల అకౌ ంట్లలో ఉన్న డబ్బులు విడుదల చేయడం కోసం కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అన్నా రు. సమస్య పరిష్కారం కాకపోతే నిరాహార దీక్షలతో పాటు పోరాటం చేయ డానికి వెనకాడబోమని, మా దళిత జాతులకు అన్యాయం జరుగుతుంటే చూడబోమని, దళిత బంధు విడుదల అయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని వస్తామని, దళిత బంధు రెండో విడత నిధులు విడుదల కాకపోవడం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుట్ర ఉందని, ఆయన వల్లనే నిధులు ఆగిపోయాయని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని రాజ్ కుమార్, సరిగొమ్ముల సదానందం, పర్లపెల్లి రమేష్, రేణుకుంట్ల రవీందర్, మైస మేషేక్, సతీష్, మహేష్, రాజేందర్, విజేందర్, రామ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సహకార భారతి రాష్ట్ర మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించిన వ్యవసాయశాఖ ఏడిఎ రణధీర్ రెడ్డి

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలం లోని చింతకుంట గ్రామంలోని రైతుసంఘ భవనంలో జరిగే సహకార భారతి రాష్ట్ర మహాసభ పోస్టర్ ను వ్యవసాయ ఎడిఎ కె. రణధీర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ జరిగే సహకార భారతి రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున రైతులు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ మామిడి కృష్ణ, ఎఇఓ సిహెచ్ రాంరెడ్డి, రైతు సంఘము అధ్యక్షులు, సంఘ కన్వినర్, సంఘ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బదిలీ ఉద్యోగులను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో ట్రాన్స్ కో ఏఈ త్రిమూర్తి, సబ్ ఇంజనీర్ లు ఇటీవల బదిలీ కాగా మంగళవారం ట్రాన్స్ కో కార్యాలయంలో అధికారులను మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్, కాంగ్రెస్ నేతలు పైడి కుమార్, జగన్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

## - డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిర్వాహకులు సిరిసిల్లలో నిరసన చేపట్టారు.బుధవారం డిగ్రీ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు గంట్యాల భూమేష్, కొలనూరు శేఖర్ రెడ్డి,గుగ్గిళ్ల జగన్ గౌడ్ లు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు బకాయలు విడుదల చేయకపోవడంతో కళాశాలలను ఆర్థిక ఇబ్బందులచే




నిర్వహించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అద్దె భవనాలకు,అధ్యాపకుల వేతనాలు, నిర్వహణ ఖర్చుల కోసం చేసిన అప్పులకు వడ్డీలతో తడిసి భారమైందని,పాత అప్పులు తీర్చలేక,కొత్త అప్పులు పుట్టక పండుగ పూట అధ్యాపకుల వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని,ప్రభుత్వ ఉన్నతాధికారులకు, మంత్రులకు,స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చామని,శాంతి యుత దీక్షలతో నిరసన వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదని ఆరోపించారు.ఉన్నత విద్య లక్ష్యాన్ని నీరుగారుస్తూ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఆర్టీఎఫ్ నిధులను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి,రాజేశ్, అధ్యాపకులు అజీమ్ పాషా,దామెర స్వామి, లక్ష్మణ్, చిటికెన వేణుగోపాల్, కిరణ్, వేణుమారవ్,చక్రపాణి,మధు, కిరణ్ పాల్గొన్నారు.



## మండల మాదిగ సంక్షేమ సంఘం కమీటి ఎన్నిక

**సూర్య మేడిపల్లి**

బిబీమారం మండల కేంద్రంలో మంగళవారం రోజు నూతనంగా మాదిగ సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ప్రెసిడెంట్ గా దువాస గంగాధర్,గౌరవ ప్రెసిడెంట్ గా గడ్డం శశి కుమార్,వైస్ ప్రెసిడెంట్ గా తెడ్డు విజయ్,దువాసా నారాయణ,ప్రధాన కార్యదర్శి గా చిలువేరి వెంకటేష్,కోశారిగా బంగారు దీపక్,ప్రచార కార్యదర్శిగా ఆరే ధరి,కార్యదర్శి మఖిలి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభ్యులుగా అంబటి గోపి,నల్ల కొండయ్య,బొల్లె అనిల్,లింగంపల్లి గణేష్,నల్ల నర్సయ్య,సంతోష్,వినోద్ లు ఎన్నికయ్యారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష

**సూర్య జగిత్యాల**

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మంగళవారం తీర్పునిచ్చారు. ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్రం తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన బద్రి వెంకటి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడగా కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్టు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు.

## హార్వెస్టర్ యజమానులతో వ్యవసాయాధికారి అవగాహన

**సూర్య మేడిపల్లి**

బివరి కోతల సమయంలో రైతులు,హార్వెస్టార్ యజమానులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మంగళవారం రోజు వ్యవసాయాధికారి మహమ్మద్ షాహిద్ ఆలీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.హార్వెస్టర్ తో పంటలు కోసే సమయంలో ఫ్యాన్ స్పీడ్ తగు మోతాదులో పెట్టుకొంటే తాలు,తప్ప తగ్గుతుందని సూచించారు.హార్వెస్టర్ ఆర్ పి ఎం 16నుండి18మధ్య ఉంచినట్లయితే నాణ్యమైన వరి ధాన్యాన్ని పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సురేందర్ నాయక్,సురేందర్,అనిల్,సాయి ప్రియ,స్రవంతి,హర్వ్టర్ యజమానులు పాల్గొన్నారు.






## పూడూరు రైతు వేదిక లా పంట సాగు పై అవగాహన

### -రైతు నేస్తం లొ ప్రతి ఒక్కరైతు పాల్గొనాలి ఎంఎవో జ్యోతి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు రైతు వేదిక లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫారెన్స్ జరిగింది. యాసంగి లో వేసే శనగ పంట యొక్క యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు.ప్రస్తుత పరిస్థితులలో వరి పంట లో ఎక్కువగా ఆశిస్తున్నటువంటి పాముపోడ, బాక్టీరియా, ఆకు ఎండు తెగులు, ఆకు ముడుత, సుడి దోమ ల నివారణ చర్యల గురించి వివరించారు. శనగ పంటకు సంబంధించి ఇతర సందేహాలను శాస్త్రవేత్తలతో పూడూరు గ్రామానికి చెందిన వెల్ముల రా%శీ%రెడ్డి అనే రైతు మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి తెలుసుకునే అవకాశం ఉంటుంది అని మండలం లోని రైతులు ప్రతి మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని శాస్త్రవేత్తలు చెప్పే సలహాలు సూచనలు తెలుసుకొని రైతులకు ఉన్న సందేహాల గురించి శాస్త్రవేత్తల తో నేరుగా మాట్లాడి తెలుసుకునే అవకాశం ఉంది అని ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి తెలిపారు.

ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి, ఏఈవో లు గ్రీష్మ ,మంజుల,రైతులు పాల్గొన్నారు.

## టి-ఫైబర్ సేవలను వినియోగించుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

టి-ఫైబర్ సేవలను వినియోగించుకోవాలని మంథని ఎడిఎ అంజనీ, టీ-ఫైబర్ జిల్లా మేనేజర్ సాయి తేజ లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు వేదికల ద్వారా ప్రతి మంగళవారం రైతు నేస్తం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రైతు నేస్తం ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధకులు,వ్యవసాయ శాఖ అనుసంధానంతో రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలుకువలను, సూచనలు అందజేస్తుంది. అందులో భాగంగా టి-ఫైబర్ సేవలను వినియోగించు కోవాలని ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమ్మిట్ నీ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభిస్తూ రత్నాపూర్ రైతు వేదిక లో ఉన్న అధికారులతో, రైతులతో మాట్లాడుతూ టి-ఫైబర్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. టి-ఫైబర్ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు యార వెంకన్న, వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ లు గుడికందుల అరవింద్, వేల్పుల నవీన్, సుధీర్, మురళి మధు, టి.మధుకర్, ప్రత్యూష, సాగర్, హారిక, శ్రీలేఖ, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.





## దుండగులను కఠినంగా శిక్షించాలి

**సూర్య మల్లాపూర్**

ఆలయంలో చొరబడి దేవతా విగ్రహాన్ని ద్వంసం చేసిన దుండగులను శిక్షించాలని మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని చిట్టాపూర్ గ్రామ యువకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో చొరబడి విగ్రహాన్ని ద్వంసం చేసిన వ్యక్తిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని హిందూ మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని మత విద్వాంసాలకు పాల్పడితే తరిమి కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మోహన్ రెడ్డి, శేఖర్, అంజిరాజ్ ,అందే సత్యం, లింగారెడ్డి, సాయికుమార్, ప్రతాప్, గంగారం, అంజిరెడ్డి, ప్రణయ్ హనుమంత రెడ్డి, రాజేశం, రవి, నాగభూషణం పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు కోరుట్ల పట్టణంతోపాటు మండలంలోని పలువురికి 119 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు 11913804 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 10 లక్షల 15 వేల 500 రూపాయల విలువగల 43 చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకటరావు, దారిశెట్టి రాజేష్ ,ఫఈ%శీ%, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగలకు డప్పులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలో మంగళ వారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా మాదిగ కులస్తులకు డప్పులను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యావనంది శేఖర్ తన స్వంత ఖర్చులతో 30 టీ షర్ట్ లు,16 దప్పులను కోనుగోలు చేసి ఎమ్మెల్యే ద్వారా వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, వెలిచాల సత్యనారాయణ, వర్ది నేని లింగరావ్, పూంద్ర నారాయణ రెడ్డి, పంబాల శంకర్, తాండ్రియాల చారి, పులి హరిప్రసాద్,రెడ్డి తదితరులు ఉన్నారు.

## బదిలీ ఉద్యోగులను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో ట్రాన్స్ కో ఏఈ త్రిమూర్తి, సబ్ ఇంజనీర్ లు ఇటీవల బదిలీ కాగా మంగళవారం ట్రాన్స్ కో కార్యాలయంలో అధికారులను మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్, కాంగ్రెస్ నేతలు పైడి కుమార్, జగన్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

**- అదనపు డిఆర్డిఓ,డిపిఎం లు**

**సూర్య, ఇల్లంతకుంట**

గ్రామీణ ప్రాంతాల్లో పెరటి కోళ్ల పెంపకంతో ఆరోగ్య ఆదాయంగా,ఆర్థికాభివృద్ధి సాధిస్తామని జిల్లా అదనపు డిఆర్డీఓ శ్రీనివాస్, డిపిఎం సుధారాణి లు అన్నారు. మంగళవారం మండలం సోమారంపేట గ్రామంలో రాజన్న మదర్ యూనిట్ ద్వారా పెంచుతున్న 6 వారాల పెరటికోళ్లను,అమ్మకాలను డీఆర్డీఓ శ్రీనివాస్,డీపీయం సుధారాణి,ఎంపిడిఓ శశికళ లు కలిసి ప్రారంభించారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరటికోళ్ళ పెంపకం ద్వారా గ్రామీణ ప్రాంతాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, బ్రాయిలర్ కోళ్ళ కన్నా నాటుకోళ్ళు ఆరోగ్య రీత్యా



బాగుంటుందని తెలిపారు. మంచి సంరక్షణ పద్దతులు పాటిస్తూ పెరటికోళ్ళు పెంచడం ద్వారా మరో ఏడు వారాల్లో గ్రుడ్లు పెడుతాయని తద్వారా కోళ్ళ సంఖ్య పెంచుకోవచ్చని రెండు నెలల తర్వాత కోళ్ళ అమ్మకం ద్వారా రెట్టింపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. మదర్ యూనిట్ ద్వారా పెంచిన పెరటికోళ్ళు 400 గ్రాముల బరువు కలిగివవి ? 110.లకి ఒకటి చొప్పున అమ్మకానికి సిద్దంగా ఉన్నాయని,సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల సమాఖ్య కార్యాలయం లో జరిగిన మొదటి సమావేశానికి హాజరై సెర్ప్ ద్వారా అమలవుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు, బ్యాంకు లింకేజీ, లోకోస్ అజీవిక డిజిటల్ రిజిస్టర్ ఎంట్రీ లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ ,ఏపీయం వాణిశ్రీ, సీసీలు రాంచంద్రారెడ్డి, వెంకటేశం, రాజేశ్వరి మండల సమాఖ్య ఓబీలు వీఓఏలు, నిర్వాహకులు కవిత బాలరాజు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి నీటి శీతలీకరణ యంత్రం వితరణ

**సూర్య, జాలపల్లి**

మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సనాతన ఐటి కంపెనీ నిర్వాహకులుయగ్ర శ్రీరంగనాథరాజు, శ్రీనాథరాజు,సాయినాథరాజులు వారి తాత కీ.శే కాంచనపల్లిరామచంద్ర రాజు(బట్టు పంతులు) లలితాదేవి జ్ఞాపకార్థం రూ.15000వేల విలువ చేసే నీటి శీతలీకరణ యంత్రం మంగళవారం రాజరాజేశ్వర ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.మండల కేంద్రానికి చెందిన



కీశే.రామచంద్ర రాజు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేశారు.జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలనే భావంతో ఆయన కూతురు యగ్ర శ్రీదేవి కుమారులు ఆలయానికి భక్తుల సౌకర్యార్థం నీటి శీతలీ కరణ యంత్రం అందజేసినందుకు ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ ప్రధాన దాత నల్ల మనోహర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాశకుల అనిల్,మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మ ఐలయ్య,దేవసాని శంకరయ్య,వంగపెల్లి వెంకటరమణ,లెక్కల వజ్రారెడ్డి,గంప రమేష్,ఆవుల ఐలయ్య,చొప్పరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- బీజేపి నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి సుగుణాకర్ రావు**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీలో పలువురు అధ్యాపక అధ్యాపకేతర బృందాన్ని బీజేపీ నాయ కులు, ఎమ్మెల్సీ అభ్యర్థి సుగుణాకర్ రావు కలిసినారు. ఈ సందర్భంగా ఆయన రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందిగా వారికి విజ్ఞప్తి చేశారు.

## చెరువులో చేప పిల్లలు విడుదల

**సూర్య, గన్నేరువరం**

గన్నేరువరం మండలంలోని గునుకుల కొండా పూర్‌లో శ్రీ మైలారం కుంట చెరువులో మంగళవారం రోజున ముదిరాజ్ సంఘం కులం పెద్ద మనుషులు 50,000 రూపాయల విలువగల చేప పిల్లలను వదిలారు. కార్యక్ర మంలో ముదిరాజ్ కులపెద్ద మనిషి గూడెల్లి మల్లేశం, సభ్యులు చొక్కల్ల కొండయ్య, బల్ల బలరాజ్, చోక్కల్ల నర్సయ్య, చోక్కల్ల బుచ్చయ్య, పాల్గొన్నారు.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వస్తువుల వితరణ

**సూర్య, కొత్తపల్లి**

కరీంనగర్ రేకుర్తిలో పెద్ది ప్రమీల జ్ఞాప కార్థం వారి యొక్క కుటుంబ సభ్యులు మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బదిరుల పాఠ శాలలో, బ్లైండ్ స్కూల్లో వారి యొక్క అవసరాల నిమిత్తం టేబుల్ ఫ్యాన్, ఫ్యాన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**సూర్య, కరీంనగర్ టౌన్**

స్థానిక ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని కళాశాల ఫిజిక్స్ విభాగంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ అబ్దుల్ కలాం జీవిత శైలి, వారు సాధించిన విజయాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు తెలియ జేశారు. ఫిజిక్స్ విభాగం అధిపతి పి నితిన్ విద్యార్థులను ఉద్దేశించి అబ్దుల్ కలాం సూచించిన మార్గంపై నడుస్తూ విజయాలను సాధించాలని తెలిపారు. ఫిజిక్స్ విభాగం ఉపన్యాసక బృందం డాక్టర్ కె రాజేష్, డాక్టర్ ఏ రాజేశ్వరి, డాక్టర్ బి అశోక్, బి రాజు, డాక్టర్ రమేష్ బాబు, జువాలజీ విభాగం అధిపతి జ్యోతిలక్ష్మి, కిరణ్మయి, గణిత విభాగం అధిపతి రాజేష్, కంప్యూటర్ విభాగం అధిపతి ఆంజనేయులు, ఇతర ఉపన్యాసక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**- సిపిఐ పార్టీ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి**

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో ఉదయం పూట తడిసిన ధాన్యాన్ని రైతులతోపాటు పరిశీలించిన బోయిని తిరుపతి అనంతరం మాట్లాడుతూ గత పది రోజులు నుంచి వరి ధాన్యం కోతలు మొదలయినాయి ఐకెపి సెంటర్లు లేక రోడ్లపైనే ధాన్యం కుప్పలుగా పోసి నారు అని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కుప్పలు తడుస్తు న్నాయి వాటిని రోడ్లపైనే ఆరబోస్తున్నారు. అవి కొంచెం ఆరే సమయానికి మళ్లీ వర్షాలు పడుతున్నాయి దీనివలన వడ్లు పూర్తిగా నల్లగా మారుతును న్నాయి.దీన్ని అదునుగా భావించి దళారులు ప్రభుత్వ రేటు కన్నా చాలా తక్కువకు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో దళారులకు తక్కువ రేటుకు అప్పజెప్పి పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు లబోదిబో మంటున్నారు తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉన్నాయి. కావున ప్రభుత్వం తక్షణమే ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కూడా కొర్రీలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవా లని సిపిఐ పక్షాన బోయిని తిరుపతి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు ఉప్పారపు సంపతి, వెంగళ తిరుపతి,బండపల్లి మల్లేశం, రెడ్డి కొమురయ్య,దొబ్బల రాజమల్లు,ఉప్పారపు తిరుపతి, మవురపు రమేష్,రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సెయింట్ జార్జ్-CBSEలో వార్షిక క్రీడా సంబరాలు

**సూర్య, కొత్తపల్లి**

మంగళవారం రోజున కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠ శాల (CBSE)లో వార్షిక క్రీడా సంబ రాలు ప్రారంభించారు.మొదటగా విద్యార్థులు ఆటల యొక్క ప్రాముఖ్య తను తెలుపుతూ అద్భుతమైన నృత్య ప్రదర్శన మరియు ప్రసంగాలతో అలరించారు.తదుపరి చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపల్స్ భార్గవ్ గారు మరియు నిరంజన్ గారు, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి టార్చ్‌తో రన్ చేసి ఆటలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ మాట్లాడు తూ విద్యార్థులకు చదువుతో పాటు శారీరక ధృఢత్వం కూడా ఎంత ముఖ్య మని మరియు పాఠశాలలో చదివేపుడే వాళ్లకి ఈ అవకాశం వస్తుందని, ఈ వార్షిక క్రీడా సంబరాలు మూడు రోజులు అనగా అక్టోబర్ 15,16 & 17 లలో జరుగుతాయని మొదటి రోజు అథ్లెటిక్స్ రెండవ రోజు క్రికెట్, ఖో-ఖో మరియు బాస్కెట్బాల్, మూడవరోజు వాలీబాల్ హ్యాండ్ బాల్ మరియు టేబుల్ టెన్నిస్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఆటలు కేవలం సెయింట్ జార్జ్ విద్యార్థులకు మాత్రమే మరియు ఈ ఆటలు క్రీడా స్ఫూర్తిని పెంపొం దిస్తాయని వాక్యానించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ జగన్, రజిత, పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

**- డీఈఓ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని మంగళవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.ఎస్ ఏ సోషల్, ఎస్ ఏ ఇంగ్లీష్, ఎస్ ఏ హిందీ లతో పాటు 3ఎస్ జి టి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఉపాధ్యాయులు లేక తీవ్రంగా నష్టపోతున్నారని,వెంటనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్మాల గ్రామ మాజి సర్పంచ్ ఏడబోయిన రాజు, నాయకులు గొర్రె కిషోర్, మిద్దె సత్యనారాయణ, రాజబోయిన ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అధ్యక్షుడి పై చర్యలు తీసుకోండి

**- ఠాణా మెట్లు ఎక్కిన ప్రెస్ క్లబ్ సభ్యులు**

**సూర్య, ఎల్లారెడ్డి పేట**

జర్నలిస్టు శ్రీనివాస్ రాజుకు మద్దతుగా మండల జర్నలిస్టులు పోలీసు స్టేషన్ కి తరలి వెళ్లారు. జర్నలిస్టు శ్రీనివాస్ రాజు ఇటీవల ఫ్రెండ్స్ యూత్ క్లబ్ పై ఓ వార్త రాయగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ హరి అతన్ని దూషించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగ తన పరువును భంగం కలిగించారని అతడిపై శ్రీనివాస్ రాజు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వార్త రాసినందుకు జర్నలిస్టును దూషించడం పట్ల ఎల్లారెడ్డిపేట మండల జర్నలిస్టులు మంగళవారం పోలీస్ స్టేషన్ కి వెళ్లి బీఆర్ఎస్ నాయకుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు. ఇక్కడ బాల్ చందర్ రెడ్డి , ఎదురు గట్ల ముత్తయ్య, గౌరీ శంకర్, సయ్యద్ షరీఫ్, శ్యామంతుల అనిల్ , కులేరి కిషోర్, బండారి బాల్ రెడ్డి, శ్రీరామోజు శేఖర్, కందుకూరి రవి, కట్టెల బాబు, పంజ సంపత్, భూ శంకర్, చెట్కూరి తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.




## జాతీయస్థాయి రెస్క్యూ పోటీలకు ముస్తాబవుతున్న రెస్క్యూ స్టేషన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాతీయ స్థాయిలో జరిగే 53వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలకు ఆర్జీ–2 డివిజన్ పరిధిలోని రెస్క్యూ స్టేషన్ ముస్తాబయింది. రెస్క్యూ స్టేషన్ జరుగుతున్న పనులను కొత్తగూడెం కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ–2 జీఎం ఎల్.వి. సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కాంపల్లి శ్రీనివాస్ రెడ్డి లు పరిశీలించారు.

# చెరువులు, కుంటలను పరిరక్షిస్తాం - మత్స్యకారులకు అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య-సుల్తానాబాద్**

చెరువుల, కుంటల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు అన్నారు. తెలంగాణ మత్స్య శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఊర చెరువులోకి చేప పిల్లలను వదిలిపెట్టారు. సుల్తానాబాద్ ప్రాంతంలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి అవుతున్నాయని, దీనివల్ల తమ ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని పలువురు మత్స్యకారులు సభలో ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పాలించిన శాతవాహనులు, కాకతీయులు, నైజాంల కాలం నుండి తెలంగాణలో గొలుసు కట్టు చెరువులు ప్రత్యేకతను సంచరించుకున్నాయని చెప్పారు. ఇవి మనకు ప్రకృతి ప్రసాదించిన వరం అని అన్నారు. రైతులు, మత్స్యకారులు, అలాగే వీరిపై ఆధారపడి ఎంతోమంది చెరువుల వల్ల ఉపాధి



పొందుతున్నారని అన్నారు. గ్రామాలలో భూగర్భ జలాలు పెంపొందించడానికి, వర్షపు నీరు, వరదలు సైతం ఊర్లలోకి రాకుండా చెరువులు లోకి వెళ్లే విధంగా పూర్వికులు వీటిని నిర్మించారని చెప్పారు. కానీ అవి ప్రస్తుతం ఆక్రమణలకు గురి కావడం వల్ల ఎన్నో విధాలుగా నష్టం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వం వీటిని పరిరక్షిస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక పోతుందని విమర్శించారు. చెరువులు, కుంటలను పరిరక్షిస్తామని, ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల నిబంధనలను అమలు చేస్తామని, మూసి నదిలో నీళ్లు కొబ్బరి నీళ్ళలా తయారు చేస్తామని ప్రగల్భాలు పలికిన కెసిఆర్, కేటీఆర్ లు ఇందుకోసం జీవోలు జారీ చేసి గత పది సంవత్సరాలుగా పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుండగా ఒకరిద్దరు బాధితులను పట్టుకొని మొసలి కన్నీరు కారుస్తున్నారని, కావాలని రాద్ధాంతం చేస్తున్నారని ప్రజలు వీటిని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి మంచి పనికి అడ్డు పుల్లలు వేయడమే బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారని విజయ రమణారావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దన్నాయక్ దామోదర్ రావు, డిఎఫ్ఓ భాస్కర్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, స్థానిక మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యద ర్శి గరిగే శ్రీనివాస్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ లీడర్లు, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల ఆడపడుచుకు పట్టు వస్త్రాలు ఓడి బియ్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**

పద్మశాలీల ఆడపడుచు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవార్లకు పట్టణ పద్మశాలి సంఘం వారు పట్టు వస్త్రాలు మోడీ బియ్యం సమర్పించారు.మంగళవారం రోజున సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వెంకన్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి-పద్మావతి అమ్మవార్లకు ఒడిబియ్యం,పట్టు వస్త్రాలు సమర్పించారు.మంగళవారం ఉదయం సిరిసిల్ల మార్కండేయ దేవాలయం నుండి పట్టు వస్త్రాలతో పాటు బియ్యాన్ని పద్మశాలీలు డప్పు వాయిద్యాలతో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తీసుకువచ్చి సమర్పించారు.ఆండాలమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించే కార్యక్రమం జరుగుతుండగా మొదటి ఓడి బియ్యాన్ని పద్మశాలీలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ఒడిబియ్యం,పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో వైభవంగా భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసేలా సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ ఒడిబియ్యం



పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ,కార్యవర్గ సభ్యులకు పద్మశాలి కుల బాంధవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రథోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ద్వారా చేపట్టాల్సిన అన్ని చర్యలు చేపడుతూ ఇట్టి బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. భక్తులందరూ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుతూ శ్రీశాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవ శుభాకాంక్షలు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకట రమణ,కౌన్సిలర్ సభ్యులు పత్తిపాక పద్మ,గుడ్ల శ్రీనివాస్,దార్నం అరుణ లక్ష్మీనారాయణ,గెంట్యాల శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, సిరిసిల్ల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ గాజుల బాలయ్య,మోర రవి, యువజన విభాగం అధ్యక్షులు గుండ్లపల్లి పూర్ణచందర్,మహిళా విభాగ అధ్యక్షురాలు కామిని వనిత,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడపు రవీందర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,బోల్లి రామ్మోహన్, పద్మశాలి కుల బాంధవులు,దేవాలయం మాజీ అధ్యక్షులు ఉప్పుల విట్టల్ రెడ్డి,మాజీ ధర్మకర్తలు, పుర ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై కేసును ఎత్తివేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి,జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్ తదితరులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్,జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు.అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడు తూ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్,సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు.తప్పు చేయని జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని,కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# లింగమూర్తికి సన్మానం

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుంటి ఎల్లయ్య సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియామకం అయిన హుస్నాబాద్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,పిసిసి కార్యవర్గ సభ్యులు కేడం లింగమూర్తిని చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి ఎల్లయ్య మంగళవారం హుస్నాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలో అహర్నిశలు కృషి చేసిన కేడం లింగమూర్తిని గుర్తించి సిద్దిపేట జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ గా నియమించడం పట్ల రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎల్లయ్య ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి, క్రమశిక్షణతో పని చేసిన కార్యకర్తలకు,నాయకులకు గుర్తింపు ఉంటుందని ఎల్లయ్య పేర్కొన్నారు.కేడం లింగమూర్తితో పాటు పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ ను,ఎండి హసన్ ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినట్లు ఎల్లయ్య చెప్పారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మంగళవారం పలు కుటుంబాలను పరామర్శించారు. ఖమ్మం జిల్లా పినపాక లో సింగరేణి ఆర్జీ-3 రిటైర్డ్ జిఎం తన్నీరు వెంకటేశ్వరరావు (టి.వి.రావు) తండ్రి ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. 8 ఇంక్లైన్ కాలనీలో మాజీ వైస్ ఎంపీపీ బొల్లంకొండ విజేందర్ రెడ్డి తల్లి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల కేంద్రంలోని గోకుల్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ సాన సురేష్‌ను తన నివాసంలో మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం ఎలా జరిగింది, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి

## - మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



భారతదేశ మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవలు మరువలేనివని సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్మన్ అడెపు రవీందర్ అన్నారు. సిరిసిల్ల పట్టణ న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని,పేదరికంలో జన్మించి పేపర్ వేసుకుంటూ చదువుకొని సైంటిస్ట్ అయ్యాడని,రాష్ట్రపతి పదవి కూడా స్వీకరించాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 30 మంది పేపర్ బాయ్స్ కి పెన్నులు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు,ఉపాధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం, కోశాధికారి బొద్దుల బాలకృష్ణ,గౌరవ సలహాదారులు బైరి దేవదాస్,కార్యవర్గ సభ్యులు రాగుల వేణుగోపాల్,వెంగళ శ్రీకాంత్,ఏల్లే శ్రీనివాస్,చిట్యాల శ్రీహరి,నునుగొండ రవీందర్ రెడ్డి, పేపర్ బాయ్స్ పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలంలో సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మంథని మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలందరికి అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం లక్ష్మీ మల్లు, బొమ్మగోని అనిల్, తాటికొండ శంకర్, ఉప్పరి శ్రీనివాస్, తోట రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలి ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**

రాబోవు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ మరియు టీచర్స్ శాసన మండలి(ఎమ్మెల్సీ)నియోజకవర్గ ఎన్నికల కోసం ఓటర్ గా నమోదు చేసుకొనుటకు అవకాశం వచ్చే నవంబర్ 6కి చివరి తేదీ అవుతుంది.కావున దీని గురించి అవగాహన కార్యక్రమం 16-10-24 బుధవారం రోజున ఉదయం 11 గంటలకి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మీటింగ్ హాల్,కోరుట్ల నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,వివిధ ప్రభుత్వ డిపార్మెంట్స్ హెడ్స్ హాజరు కాగలరని కోరనైనది.